RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:14 SATURDAY ,MAY 16,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :14 శనివారం, మే 16, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

### జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు
### వివరాలు వెల్లడించిన ఎన్‌టిఎ



**తెలంగాణ పత్రిక :** ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర -మిగతా 2లో

## 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని



-ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
-రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
-రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
-సిఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణ పత్రిక :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి -మిగతా 2లో



## ఇందిరమ్మ ఇళ్లపై బిగ్ అప్‌డేట్..


### మంత్రి పొంగులేటి ప్రకటన

**తెలంగాణ పత్రిక :** జూన్ 2వ తేదీన ఆదిలాబాద్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. తొలి విడతలో మూడు లక్షలకు పైగా ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పుకొచ్చారు. 2.90 లక్షల ఇళ్ల గ్రౌండింగ్ పూర్తి అయిందని.. ఇప్పటికే 50 వేల గృహప్రవేశాలు పూర్తి చేశామని వివరించారు. వరంగల్, ఖమ్మం జిల్లా హౌసింగ్, రెవెన్యూ అంశాలపై శుక్రవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి -మిగతా 2లో

## పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల


### లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు
### ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం

**తెలంగాణ పత్రిక :** ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే,



అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో..లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2లో

## చిరుజల్లులతో నగరవాసులకు ఉపశమనం



**తెలంగాణ పత్రిక :** గత కొద్దిరోజులుగా మండుతున్న ఎండలతో ఉక్కపోతకు గురైన ప్రజలకు శుక్రవారం సాయంత్రం కురిసిన చిరుజల్లులు కొంత ఉపశమనం కలిగించాయి. పెరిగిన ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు వర్షంతో చల్లని వాతావరణం ఏర్పడింది. -మిగతా 2లో



## ఎన్నికలు కాగానే పెట్రోల్ ధరలు పెంచారు

-మోడీ వైఫల్యానికి ఇది నిదర్శనం
-మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ

**తెలంగాణ పత్రిక :** ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు.ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని 2లో

## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

### సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు
### రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి



**తెలంగాణ పత్రిక :** ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృందం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది.అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ ప్రక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు. -మిగతా 2లో

## ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్

### ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్



**తెలంగాణ పత్రిక :** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు చేసింది. 'ద్రవ్యోల్బణ వ్యక్తి మోదీ. ఈరోజు మరోసారి ప్రజలపై కొరడా ఝుళిపించారు' అంటూ కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు చేసింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలకు ముడిపెట్టింది. ఎన్నికలు ముగిసిన -మిగతా 2లో

## పెట్రో ధరల పెంపు అనివార్యం

### కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు
### మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తెలంగాణ పత్రిక :** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని



మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. -మిగతా 2లో

## ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప నాయకుడు కానీ!

### కేసీఆర్ సీఎం అయ్యాక ప్రజలకు దూరమయ్యారన్న కవిత
### పరిపాలన కాలంలో కేసీఆర్ యంత్రంలా పని చేశారని వ్యాఖ్య
### అందుకే ఆయనకు ప్రజల భావోద్వేగాలు అర్థం కాలేదన్న కవిత



**తెలంగాణ పత్రిక :** ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప వ్యక్తి అని, అందులో ఎవరికీ అనుమానాలు లేవని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కానీ ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలకు క్రమంగా దూరమయ్యారని అన్నారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పరిపాలన కాలంలో కేసీఆర్ ఒక యంత్రంలా మాత్రమే పనిచేశారని అన్నారు. అందువల్లే ఆయనకు ప్రజల -మిగతా 2లో

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

**-మొదటి పేజీ తరువాయి:** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

**-మొదటి పేజీ తరువాయి:** ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: దిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: దిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

# ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్

**-మొదటి పేజీ తరువాయి:** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు చేసింది. 'ద్రవ్యోల్బణ వ్యక్తి మోదీ. ఈరోజు మరోసారి ప్రజలపై కొరడా ఝుళిపించారు' అంటూ కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు చేసింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలకు ముడిపెట్టింది. ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ తన వసూళ్లు ప్రారంభించారంటూ ఆరోపించింది. ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయన్నది ఊహించినదే అంటూ తృణమూల్ కాంగ్రెస్ దుయ్యబట్టింది. ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్‌పై విలువ ఆధారిత పన్ను తగ్గిస్తుందా అంటూ పశ్చిమబెంగాల్‌లో కొత్తగా కొలువుదీరిన భాజపా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్రం ఇంధన ధరలు పెంచడంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ వ్యంగ్యంగా స్పందించారు. 'మీరు ముందుకుసాగాలంటే.. సైకిల్ ఒక్కటే ఆప్షన్' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనికి సైకిల్ తొక్కుతూ ఉన్న క్యారికేచర్‌ను పంచుకున్నారు. 'సైకిల్ పైనే ప్రయాణం కొనసాగిస్తామని ఇదివరకే చెప్పాం' అని దానికి ఆయన క్యాప్షన్ పెట్టారు. కాగా.. సమాజ్‌వాదీ పార్టీ గుర్తు సైకిల్ కావడం గమనార్హం. ఇక, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దీంతో ప్రభుత్వరంగ చమురు కంపెనీలపై ఆర్థిక ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. ఈక్రమంలోనే లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి.

# పెట్రో ధరల పెంపు అనివార్యం

**-మొదటి పేజీ తరువాయి:** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు. అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

# చిరుజల్లులతో నగరవాసులకు ఉపశమనం

**-మొదటి పేజీ తరువాయి:** గత కొద్దిరోజులుగా మండుతున్న ఎండలతో ఉక్కపోతకు గురైన ప్రజలకు శుక్రవారం సాయంత్రం కురిసిన చిరుజల్లులు కొంత ఉపశమనం కలిగించాయి. పెరిగిన ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు వర్షంతో చల్లని వాతావరణం ఏర్పడింది. సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకోవడంతో అంబర్‌పేట పరిసర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. దీంతో రోజంతా ఉన్న వేడి తీవ్రత తగ్గి వాతావరణం చల్లబడింది. ఎండలతో అలసిపోయిన ప్రజలు ఈ వర్షంతో ఊపిరిపీల్చుకున్నారు. అయితే సాయంత్రం సమయంలో కురిసిన వర్షం కారణంగా రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రధాన రహదారులపై స్వల్పంగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఇళ్లకు బయలుదేరిన ఆఫీసు సిబ్బంది ట్రాఫిక్ సమస్యలతో అవస్థలు పడ్డారు. పిల్లలు, యువత వర్షాన్ని ఆస్వాదిస్తుండగా, వ్యాపారులు మాత్రం ఆకస్మిక వర్షంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉందని



వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో ఉష్ణోగ్రతలు కొంత మేర తగ్గే అవకాశముందని అధికారులు చెప్పారు.

## ఇందిరమ్మ ఇళ్లపై బిగ్ అప్‌డేట్..

**-మొదటి పేజీ తరువాయి:** ఈ సమావేశానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. మరో 2 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేశామని ప్రస్తావించారు. ఐటీడీఏ ప్రాంతాలకు అదనపు ఇళ్లు కేటాయిస్తున్నామని తెలిపారు.

**అర్హులందరికీ ఇళ్లు..**

అర్హులందరికీ ఇళ్లు వచ్చే వరకు 3, 4 విడతలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పాత ఇందిరమ్మ లబ్ధిదారులకు కూడా కొత్త ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. 600 చదరపు అడుగుల ఇళ్ల బిల్లులు క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఫారెస్ట్, సింగరేణి అడ్డంకులు సృష్టించవద్దని చెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక వసతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉచిత ఇసుక సమీప ప్రాంతాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఖమ్మం, వరంగల్‌లో భూ వివాదాలపై జాయింట్ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. రోవర్స్ సర్వేతో భూ సరిహద్దు వివాదాలు పరిష్కారమవుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

**-మొదటి పేజీ తరువాయి:** బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీని (నీట్-యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

## ఎన్నికలు కాగానే పెటరో ధరలు పెంచారు

**-మొదటి పేజీ తరువాయి:** ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే నడ్డివిరుస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు. యుద్ధం కారణం చూపుతున్నారని.. యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని.. పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

**-మొదటి పేజీ తరువాయి:** గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ పక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన పక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3-4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప నాయకుడు, కానీ!

**-మొదటి పేజీ తరువాయి:** ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప వ్యక్తి అని, అందులో ఎవరికీ అనుమానాలు లేవని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కానీ ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలకు క్రమంగా దూరమయ్యారని అన్నారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పరిపాలన కాలంలో కేసీఆర్ ఒక యంత్రంలా మాత్రమే పనిచేశారని అన్నారు. అందువల్లే ఆయనకు ప్రజల భావోద్వేగాలు అర్థం కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేతగా ఆయన ఎంతో కఠినంగా ఉండేవారని అన్నారు. కన్నబిడ్డగా సమస్యలు చెప్పుకునే అవకాశం తనకే ఇవ్వలేదని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకే అందుబాటులో లేని వ్యక్తి, ఇక సామాన్య ప్రజల కష్టాలను ఎలా వింటారని ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడి నుంచి ఒక యంత్రం లాంటి ముఖ్యమంత్రిగా మారిన తీరే ప్రస్తుత రాజకీయ పరిణామాలకు కారణమని అన్నారు.


# ఐటీఐలలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం. పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్. మల్లికార్జున స్వామి


-సాంకేతిక కారణాలతో మే 14 నుంచి ప్రారంభం కావాల్సిన దరఖాస్తుల ప్రక్రియ మే 25కు వాయిదా
-మే 25 నుంచి జూన్ 8 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లి, ప్రతినిధి మే-15 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐలు), ఏటీసీలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్. మల్లికార్జున స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్‌సీ మెమో, బోనాఫైడ్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్, టీసీ తదితర ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 14-05-2026 నుంచి ప్రారంభం కావాల్సిన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ సాంకేతిక కారణాల వల్ల 25-05-2026కు వాయిదా పడినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు 25-05-2026 నుంచి 08-06-2026వరకు[iti.telangana.gov.in] (https://iti.telangana.gov.in(utm_sourceRchatgpt.com) వెబ్‌సైట్‌లో రూ. 100 వెరిఫికేషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 01-08-2026 నాటికి 14 సంవత్సరాలు పూర్తి అయిన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ సొంత సెల్‌ఫోన్ నంబర్ మరియు ఈ-మెయిల్ ఐడీలను మాత్రమే ఉపయోగించాలని, దరఖాస్తు సమయంలో ఉపయోగించిన ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీలను ఐటీఐ కోర్సు పూర్తయ్యే వరకు మార్చకూడదని సూచించారు. మార్చిన పక్షంలో అడ్మిషన్ రద్దు అయ్యే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ సంఖ్యలో ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో కోరారు.

# కట్ట మైసమ్మ తల్లి ఆలయానికి, 50 గ్రాముల వెండి బహుకరణ





పెద్దపల్లి, ప్రతినిధి మే 15 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణంలోని, మినీ ట్యాంక్ బండ్, శ్రీ కట్ట మైసమ్మ ఆలయానికి, 50 గ్రాముల వెండిని, చందపల్లె మాజీ ఎంపిటిసి, గంగుల భారతి-వెంకటేశం దంపతులు బహుకరించారు. అనంతరం శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో, ప్రత్యేకమైన పూజలు నిర్వహించి, ఆలయ అర్చకులు, వారికి తీర్థ ప్రసాదంలో, పూలమాల, కండవతో సత్కరించి, వేద మంత్రాల ద్వారా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీ కట్ట మైసమ్మ తల్లి, శుభాశీస్సులు వారి కుటుంబ సభ్యులు అందరిపై ఉండాలని, పట్టణ ప్రజలు, సుఖ సంతోషాలతో, గడపాలని, అమ్మవారిని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ సభ్యులు, గండు రంగయ్య, భూత గడ్డ సంపత్, మున్సిపల్ కౌన్సిలర్, దొడ్డుపల్లి జగదీష్, రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, గుడికందుల మల్లయ్య, పవనూరి లక్ష్మణ్, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాజేశం, రాచమల్ల అంజయ్య, మధునయా, బొడ్డుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా చెరువుపై నిర్మిస్తున్న రోడ్డు పనులను నిలిపివేయాలి





-రోడ్డు పనులను అడ్డుకున్న శెట్టిపాలెం గ్రామ పెద్దలు,మత్స్య సహకార సంఘ సభ్యులు

వేములపల్లి మండల ప్రతినిధి మే 15( తెలంగాణ పత్రిక):-

వేములపల్లి మండల పరిధిలోని శెట్టిపాలెం గ్రామ శివారులో నుండి వెళుతున్నటువంటి రోడ్డు పనులను మత్స్య సహకార సంఘ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో శుక్రవారం అడ్డుకోవడం జరిగింది. వివరాల్లోకెళితే మిర్యాలగూడ పట్టణ ప్రాంతంలో వాహనాల రద్దీ నియంత్రించడానికి వీలుగా కోదాడ మరియు విజయవాడ ప్రాంతాలకు సులువుగా వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నటువంటి రోడ్డు పనులను శెట్టిపాలెం శివారులో నుండి పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే రోడ్డు నిర్మించే మార్గంలో శెట్టిపాలెం గ్రామానికి సంబంధించి నటువంటి ఊట చెరువు పక్కనుండే వెళుతుండడంతో సదరు కాంట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చెరువులో టిప్పర్ల ద్వారా మట్టి పోసి రోడ్డును నిర్మిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగ గ్రామ పెద్దలు మరియు మత్స్య సహకార సంఘ సభ్యులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఉన్నటువంటి చెరువును రోడ్డు పనుల పేరుతో అక్రమంగ పూడ్చి వేస్తుండడంతో చెరువు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని అలాగే వ్యవసాయానికి చెరువు నీటిపై ఆధారపడినటువంటి రైతులు దిక్కుతోచని పరిస్థితిలోకి వెళతారని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి నిబంధనలకు విరుద్ధంగ రోడ్డు పనులు నిర్మిస్తున్నటువంటి సదరు కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్, శెట్టిపాలెం గ్రామ సర్పంచ్ పెదపంగ సైదులు, బిజెపి మండల అధ్యక్షుడు పెదమా భరత్, యూత్ కాంగ్రెస్ నాయకుడు పెదమాం చంటి, గోపాల్ రావు, పందిరి రాము మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ముందస్తుగా ఉద్యమకారుల అరెస్టు

ఓదెల /తెలంగాణ పత్రిక (మే 15)




తెలంగాణ ఉద్యమకారులు చలో అసెంబ్లీ ముట్టడి పిలుపుతో మండలంలో ముందస్తుగా వివిధ గ్రామాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులను ముందస్తుగా రాత్రి అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమకారులను కించ పరిచే విధంగా నకిలీ తెలంగాణ ఉద్యమకారులు చలో అసెంబ్లీ పిలుపు ఇవ్వడం తో ప్రభుత్వం ముందస్తు చర్యలుగా మాలాంటి నిజమైన తెలంగాణ ఉద్యమకాలను అరెస్టు చేయడం సరి అయినటువంటి నిర్ణయం కాదని నిజమైన ఉద్యమకారులు ఎక్కడనైనా పిలుపునిస్తే లక్షలాదిగా తరలి వస్తారే తప్ప ఎవ్వరూ చలో అసెంబ్లీకి రాలేదని మరి దీనినీ కొంతమంది నకిలీ తెలంగాణ ఉద్యమకారులు ఇళ్లల్లో కూర్చుని తన పబ్బం గడపడం కోసం ఉద్యమకారుల పేరు చెప్పి నిజమైన ఉద్యమకారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని ప్రజలంతా గమనించాలని అదేవిధంగా ప్రభుత్వం కూడా దీన్ని గమనించి నకిలీ ఉద్యమకారులను అరెస్టు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఇలాంటి నకిలీ ఉద్యమకారులు ప్రభుత్వం దృష్టిలో నిజమైన తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం దృష్టిలో ఉద్యమకారులను చులకన చేసేందుకే ప్రయత్నం చేస్తున్నారని దయచేసి ఇలాంటి ప్రక్కనలు నమ్మి నిజమైన ఉద్యమకారులను ఇబ్బందికి గురి చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అరెస్టయినా ఉద్యమ కారులు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పెద్దపెల్లి జిల్లా ఆర్ఎంపీపీ ఎంపీ విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్ మండల అధ్యక్షులు సాతూరి రాజేశం జిల్లా ఉపాధ్యక్షులు వేయిగండ్ల తిరుపతి వేయిగండ్ల వెంకట్రాజం మాచర్ల రవీందర్ గౌడ్ అక్కల సుధాకర్ పల్లె కుమారస్వామి ఉడుత రాజయ్య ఇట్ట వేణి ఎల్లయ్య రామినేని కుమారస్వామి గుండమల్లయ్య వేల్పుల సదాశివ్ తోపాటు పలువురు ఉన్నారు

# మైనర్ బాలికపై దాడి కేసులో బండి భగీరథ అరెస్టు చేయాలని సీఐటీయూ ధర్నా




తెలంగాణ పత్రిక దమ్మపేట మే 15

దమ్మపేట:- మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని,బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. శుక్రవారం బండి భగీరథను అరెస్టు చేయాలని దమ్మ పేటలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మురహరి రఘు మాట్లాడుతూ బాలికపై లైంగిక దాడి ఘటన జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ బండి భగీరథను అరెస్టు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మీనామేశాలు లెక్కపెడుతుందని దుర్యోధన దుశ్యాసన లాగా రేవంత్ రెడ్డి బండి సంజయ్ కలయిక ఉందని అన్నారు. నేటి పాలకులు చెబుతున్నవి శ్రీరంగనీతులు చేసేవి అశ్లీల అత్యాచారాలు పనులు చందంగా బండి సంజయ్ పనితనం ఉందన్నారు. పేదవాడు అనామకుడు ఎవరైనా అత్యాచారానికి పాల్పడితే 24 గంటల్లో ఎన్కౌంటర్ చేసే పోలీసులు బలిసినోడు రాజకీయ అండదండలు ఉన్నవాడు హత్యాచారానికి పాల్పడితే చట్టం మాత్రం చుట్టంగా మారుతుందని అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కేసులను తప్పుదోవ పట్టిస్తూ బాధిత కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చట్టపరమైన క్రిమినల్‌జ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు , కోదూరు కృష్ణ నరసింహారావు రాఘవయ్య లక్ష్మీనారాయణ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను రక్షించండి చదివించండి

-జిల్లా మహిళా సాధికారిక కేంద్రం
-కోఆర్డినేటర్ దయ అరుణ




ఓదెల/ తెలంగాణ పత్రిక మే 15

ఓదెల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినిలకు పలు అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం కోఆర్డినేటర్ దయా ఆరుణ హాజరయ్యారు ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ మహిళల హక్కుల గురించి ఉన్నత విద్య అభివృద్ధి కోసం 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా విద్యార్థిలకు సమ్మర్ క్యాంపు తరగతులలో పలు కార్యక్రమాలు చేసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా ఆడపిల్లలు విద్యా ప్రాముఖ్యతపై దృష్టి సాధించాలని రక్షించండి చదివించండి నినాదంతో బాలికల హక్కుల సాధనకై ప్రభుత్వ రూపొందించిన మహిళా రక్షణ వాటిపై దృష్టి సాధించాలని ఆరోగ్య పరిరక్షణ హెచ్పివి హెచ్ పి వి వ్యాక్సిన్ పై, పలు టోల్ ఫ్రీ నంబర్ల పై అవగాహన ఉండాలని ముఖ్యంగా డ్రగ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించుకోవాలని ఆమె అన్నారు బాలికలు ముఖ్యంగా చదువుపై ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగితే అన్ని విధాల ప్రాముఖ్యతలు తెలుసుకుంటామని సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కేజీబీవీ ప్రత్యేక అధికారిని జ్యోతితో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేసిన సర్పంచ్ రవికుమార్

ఓదెల /తెలంగాణ పత్రిక (మే 15)



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేసిన సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఈ సందర్భంగా రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల కూలీలంతా జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు మంచినీరు అందుబాటులో ఉంచుకొని పనిచేయాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ తమ వెంట ఉంచుకోవాలని అన్నారు ఎవరికైనా ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే సమాచారం అందించాలని అదేవిధంగా పని జరిగే ప్రాంతంలో కూలీలకు సరియైనటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు సర్పంచ్ రవికుమార్ ముదిరాజ్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాలువల అమూల్య తో పాటు ఉపాధి హామీ కూలీలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## టి ఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 15

జగిత్యాల్ ప్రాజెక్టు తాటిపల్లి సెక్టార్ తారక రామా నగర్ అంగన్వాడి కేంద్రంలో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ జయప్రద ఆదేశానుసారం సూపర్వైజర్ లావణ్య ఆధ్వర్యంలో గర్భిణీలు ,బాలింతలు ,ఏడవదనెల పిల్లల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకి, ప్రీ స్కూల్ పిల్లలకి టేక్ హోమ్ రేషన్ 25 రోజులకు సరిపడ పంపిణి చేశారు.ఆరు నెలల నిండిన పాపకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వేసవి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఓఆర్ఎస్ వినియోగం గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య, అంగన్వాడి టీచర్ వనిత, ఆయా మౌనిక, ఆశ మంజుల గర్భిణీలు బాలింతలు ,తల్లులు, పిల్లలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగిత్యాల నుండి ఆదిలాబాద్ కు ఆర్టీసీ బస్ సర్వీసులు ప్రారంభం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 15




ప్రయాణికుల కోరిక మేరకు జగిత్యాల నుండి సారంగాపూర్ జన్నారం మీదుగా అదిలాబాద్ వరకు రెండు ఎక్స్ప్రెస్ బస్సులను ప్రారంభించిన ఆర్టీసి.ఈ బస్ లలో ఒకటి ఉదయం 8.20 గంటలకు జగిత్యాల నుండి బయలుదేరి ఆదిలాబాద్ కు 12 :20 గంటలకు చేరుకుని తిరిగి 12: 45 కు అదిలాబాదు నుండి బయలుదేరి సాయంత్రం 4:45 నిమిషములకు జగిత్యాలకు చేరు కుంటుంది.2వ బస్సు జగిత్యాల నుండి మధ్యాహ్నం12:00 గంటలకు బయలుదేరి సాయంత్రం 4 గంటలకు అదిలాబాద్ చేరుకుని తిరుగు ప్రయాణం నాలుగున్నర గంటలకు బయలుదేరి రాత్రి 8:30 గంటలకు జగిత్యాలకు చేరుకుంటుందని జగిత్యాల డిపో మేనేజర్ కల్పన తెలిపారు.

## చదువుల హరివిల్లుగా విరజిలుతున్న చల్లూర్ కు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను బదిలీ చేయాలి

-ప్రముఖ విద్యావేత్త బొంగోని రాజయ్య గౌడ్..

వీణవంక ప్రతినిధి, మే 15( తెలంగాణ పత్రిక).



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్లస్ టు ఆప్షన్ తో కూడిన విద్యా విధానానికి బీజం వేసింది. అందులో భాగంగా వీణవంక మండల కేంద్రంలోని జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ సాంక్షన్ కాగా, గత మూడు సంవత్సరాలుగా చల్లూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ, అటు ఆటలలో, ఇటు చదువులలో ఉన్నత స్థాయి ప్రతిభను పదవ తరగతి పరీక్షలలో జిల్లా స్థాయి మార్కులు సాధించడం గర్వించదగ్గ విషయమని, చదువుల హరివిల్లుగా విరజల్లుతున్న చల్లూరు గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను బదిలీ చేయాలని, విద్యార్థికు కావలసిన విద్యా వనరులు, ఉత్తమ విద్యా బోధన, ఉత్తమ ఉపాధ్యాయులు, కావలసిన మౌలిక వసతులు అనేక ఉన్నాయని, కావున తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను చల్లూరు గ్రామానికి తరలించాలని, అదే గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త బొంగోని రాజయ్య గౌడ్, పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులను, ఉన్నత విద్యాధికారులను కోరుతున్నారు.

## బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రిని సందర్శించినజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, మే 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మాతా శిశు ఆసుపత్రి కామారెడ్డి జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులు, సిబ్బందితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, మెరుగైన సదుపాయాలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోగులకు అవసరమైన చికిత్స, మందులు, వైద్య సేవలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆసుపత్రులలో పరిశుభ్రత, సమయపాలన, సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అనంతరం నూతన ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఏరియా ఆసుపత్రి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యత, పురోగతి స్థితిని సమీక్షించి, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ విద్య, ఏఈ టీఎస్ఎంఎస్ఐడీసీ సాగర్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి, ఎంసీహెచ్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పేరూరు ఆసుపత్రిలో '108' వాహనాన్ని ఏర్పాటు చేయాలి: డీవైఎఫ్ఐ

తెలంగాణ పత్రిక వాజేడు, మే 15:

ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని, ముఖ్యంగా 108 అత్యవసర అంబులెన్స్ వాహనాన్ని అందుబాటులోకి తీసుకు రావాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) ములుగు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు డీవైఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి బలుసుపాటి నరేష్ ఆధ్వర్యంలో నాయకుల బృందం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బలుసుపాటి నరేష్ మాట్లాడుతూ.. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన పేరూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలంతా నిరుపేద కుటుంబాలకు చెందినవారని తెలిపారు. ఇక్కడ అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయానికి 108 అంబులెన్స్ అందుబాటులో లేకపోవడం వల్ల గతంలో పలువురు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, ప్రజల ప్రాణాలను రక్షించేందుకు పేరూరు ఆరోగ్య కేంద్రంలోనే శాశ్వతంగా ఒక 108 వాహనాన్ని కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మరియు వైద్యాధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నరేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ముతేబోయిన మహేందర్, గౌరారపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమాలతోనే ఆదివాసీ హక్కులు సాధ్యం





వాజేడు తెలంగాణ పత్రిక మే 15

న్యాయ కళాశాల సాధనకు పూర్తి మద్దతు తెలుపుతున్న, పూసూరు సర్పంచ్ దబ్బకట్ల సుమన్దఉద్యమాలతోనే ఏజెన్సీ ప్రాంత చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరుగుతాయని వాజేడు మండలం పూసూరు సర్పంచ్ దబ్బకట్ల సుమన్ అన్నారు. శుక్రవారం వాజేడు మండలం పూసూరు గ్రామంలో ఆదివాసి యువతతో భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ. ఈనెల 24న వాజేడు మండల కేంద్రంలో జరగబోయే ఆదివాసి గర్జన సదస్సును జయప్రదం చేయాలని పూసూరు సర్పంచ్ దబ్బకట్ల సుమన్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆదివాసి చట్టాలు జీవోలు అమలు కావాలంటే ఆదివాసీ యువత యువకులు న్యాయ వ్యవస్థలో ఉత్తీర్ణత పొందాలని అన్నారు, షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి భూములకు రక్షణ కరువైందని, వలస గిరిజనేతరులు విచ్చలవిడిగా వచ్చి పార్లమెంట్ చట్టాలను నీరుగారిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేసే విధంగా,ఆదివాసి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు.వాజేడు మండల కేంద్రంలో జరగబోయే ఆదివాసి గర్జన సభకు ఆదివాసి ప్రజాప్రతినిధులు ఆదివాసి యువత అధిక సంఖ్యలో రావాలని ఆదివాసులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర,ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, మండల నాయకులు కారం రాజబాబు పద్దం సుధాకర్, కిషోర్, ప్రవీణ్, నాని,సులోచన ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు.

## వీణవంక లో పల్లె ప్రజలకు పసందైన ఎస్వీ బ్రేకరీ ప్రారంభం

-కష్టమర్లే నా దేవుళ్ళు.. బ్రేకరీ ప్రొప్రైటర్ నీల పున్నం చందర్..

వీణవంక ప్రతినిధి, మే 15 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో ఎస్వీ బేకరీ ని, నూతనంగా నిర్మించిన షాపులోకి బుధవారం మర్చి,ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బ్రేకరీ యజమాని నీల పున్నం చందర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బ్రేకరిని వేద బ్రాహ్మణుల సమక్షంలో కుటుంబ సమేతంగా ఘనంగా ప్రారంభి ంచారు.మండల కేంద్రంలో మారుతున్న కాలానికి అనుగుణంగా, బ్రేకర్ షాపులో బిస్కెట్లు, పఫ్స్, కేక్స్, కూల్ కేక్స్,ఖరా, కూల్ డ్రింక్స్ వంటి పదార్థాలను హోల్ సేల్ ధరలకే విక్రయించ బడుతుందని, చుట్టుపక్క గ్రామాల ప్రజల కొరకు ఎస్వీ బేకరీ లో ఆహార పదార్థాల తయారీలో నాణ్యతను పాటిస్తూ, కస్టమర్లకు అతి తక్కువ సమయంలో ఆర్డర్ పై బర్త్డే కేక్స్ అందించడం జరుగుతుందని, పిల్లలకు, వృద్ధులకు, విద్యార్థులకు, యువకులకు, మహిళలకు, ఉద్యోగులకు, వ్యవసాయ దారులకు అన్ని ఫెస్టివల్స్ కావలసిన కేకులు, పిజ్జాలు, బర్గర్లు, ఐస్ క్రీములు అందుబాటులో ఉండనున్నాయని వినియోగదారులు వినియోగించు కోవాలన్నారు.ఈ షాప్ ప్రారం భోత్సవం లో షాపు యజమాని నీల పున్నం చందర్, నీల రమేష్, నీల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, నీల మొండయ్య , నీల రాజయ్య, నీల పోశయ్య,బిఆర్ఎస్ నాయకులు దాసరపు రాజేంద్ర ప్రసాద్, కృష్ణ చైతన్య, క్రాంతి,ఎండి యాసిన్, హర్ష, దాడసమ్మయ్య, సాంబయ్య, మిత్రులు, కుటుంబ సభ్యులు, వ్యాపారస్తులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లంతకుంట, బోయినిపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ





-ధాన్యం తరలింపు, అన్ లోడింగ్ వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 15, తెలంగాణ పత్రిక

కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించడం, మిల్లుల్లో ఉన్న వాహనాలు అన్ లోడింగ్ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలోని రాజరాజేశ్వర రైస్ మిల్, రహీంఖాన్ పేట గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం, పొత్తూరు, బోయినిపల్లి మండలం మాన్వాడ, కొదురుపాక, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు వేగవంతంగా తరలించాలని, సంబంధిత కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకుని సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అందుబాటులో నిరుపయోగంగా ఉన్న గోదాములు వినియోగంలోకి తీసుకువచ్చి ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మిల్లుల్లో హమాలీల సంఖ్య పెంచుకుని వాహనాల్లోని ధాన్యం బస్తాలను వేగంగా అన్ లోడింగ్ చేయాలని సూచించారు. మిల్లులను పర్యవేక్షించడానికి కేటాయించిన సిబ్బంది అన్ లోడింగ్ లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.తనిఖీలో ఇల్లంతకుంట, బోయినిపల్లి, ఎల్లారెడ్డిపేట తహసీల్దార్లు సురేష్, షరీఫుద్దీన్, సుజాత, తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల కింద

# రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం





**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 15, తెలంగాణ పత్రిక

విద్యార్థులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. లైబ్రరీ లో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు. పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తక ప్రదర్శన, మానసిక ఉల్లాసానికి అందుబాటులో ఉంచిన వివిధ ఆటల పరికరాలను పరిశీలించి.. విద్యార్థులు ఈ పుస్తకాలు, ఆటల పరికరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆద్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. లైబ్రరీ అనేది చదువుకునేందుకు మంచి అవకాశమని, మిగతా వారితో పోటీ పడే స్ఫూర్తి పొందుతారని పేర్కొన్నారు. తాను కూడా లైబ్రరీలో చదివానని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులు వార్త పత్రికలు చదవాలని సూచించారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని వివరించారు. సమయం చాలా విలువైందని, సోషల్ మీడియా కు దూరంగా ఉంటూ లక్ష్య సాధన పై దృష్టి సారించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, ప్రతి సబ్జెక్ట్ కు నిర్ణీత గడువు పెట్టుకొని చదవాలని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు.స్కూల్ వెళ్ళే విద్యార్థులు లైబ్రరీకి వచ్చేలా వివరించాలని పేర్కొన్నారు. వచ్చే వారం యూత్ అండ్ పర్యాటక శాఖ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రత్యేక వాకథాన్, జాబ్ మేళా నిర్వహించ నున్నామని వెల్లడించారు. యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు.

**-కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో పరిశీలన**

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో టాస్క్ ఆద్వర్యంలో కొనసాగుతున్న కంప్యూటర్ శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు వస్తున్నారు? ఏ ఏ అంశాలు నేర్చుకుంటున్నారో ఆరా తీశారు. తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కృషితో గ్రంథాలయాలను అభివృద్ధి బాటలో తీసుకు వెళుతున్నామని తెలిపారు. గ్రంథాలయంలో చదువుకొని దాదాపు 150 మంది వరకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు. చాలా గ్రామాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్ లను ఏర్పాటు చేసి గ్రామీణ పాఠకులకు గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ ఐక్య గర్జన మహా ర్యాలీ







**-గూడూరు గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

గూడూరు మండల ప్రతినిధి:- మే 15. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న అలాగే రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాల స్థల సేకరణకు గూడూరు, చంద్రగూడెం గౌడ కుల మహిళలు, పురుషులు, యువ నాయకులు ఏకతాటిపై, ఐక్యతతో తాటి (కమ్మలు) ఆకులను పట్టుకొని గూడూరు నగరవీధుల్లో ర్యాలీగా సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ కు , అలాగే ఎమ్మార్వో ఆఫీస్ లో డిప్యూటీ తాసిల్దార్ గోలి కోమల ను కలిసి, వీరిరువురికి వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో గూడూరు, చంద్రగూడెం గౌడ అధ్యక్షులు మేరుగు మల్లయ్యగౌడ్, సమ్మెట సాంబయ్యగౌడ్, గౌడ పెద్ద మనుషులు మేరుగు కేదారి గౌడ్, పానుగంటి వీరస్వామి గౌడ్, సమ్మెట సుధాకర్ గౌడ్, యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కప్పల అనిల్ కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షుడు పానుగంటి రామకృష్ణ గౌడ్, గౌరవ అధ్యక్షుడు కన్నా వెంకటేశ్వర్లు గౌడ్ లతో పాటు, పానుగంటి అజయ్ గౌడ్, పూజారి సందీప్ గౌడ్, గోపగాని యాదగిరి గౌడ్, బత్తిని శంకర్ గౌడ్, తాళ్లపల్లి రవీందర్ గౌడ్, బాలగోని శ్రీధర్ గౌడ్, సమ్మెట వెంకటయ్య గౌడ్, చెవుబోతుల దాసు గౌడ్, గోపగాని సాలయ్య గౌడ్, మేరుగు సుదర్శన్ గౌడ్, తండ శ్రీహరి గౌడ్, సమ్మెట రఘు గౌడ్, సమ్మెట చాణక్య గౌడ్, కోల రంజిత్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర రమేష్ గౌడ్, మేరుగు రాజు గౌడ్, బొల్లికొండ రాజు గౌడ్, భీమగాని వేణు గౌడ్, వెలికట్టే జయంతి గౌడ్, సమ్మెట ప్రభాకర్ గౌడ్, సమ్మెట స్వామి గౌడ్, బుర్ర అజయ్ గౌడ్, రామగోని రాము గౌడ్, మంద వెంకన్న గౌడ్, మేరుగు కృష్ణ గౌడ్, బూరగాని సాయిబాబా గౌడ్, పుల్లూరు భాస్కర్ గౌడ్, నలమాస సందీప్ గౌడ్, పుల్లూరు శ్రీనివాస్ గౌడ్, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేయాలి: ముశం రమేష్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 15, తెలంగాణ పత్రిక

మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ, భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయినప్పటికీ రాజకీయ ఒత్తిడికి పోలీసులు లొంగి ఇప్పటివరకు అరెస్టు చేయడం లేదని ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మంత్రి బండి సంజయ్ చట్టానికి గౌరవం చూపుతూ తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.మంత్రి బండి సంజయ్ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కేసును తారుమారు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తం చేశారు. అలాగే కొత్త పార్టీ ఏర్పాటు చేసిన కె.కవిత వ్యాఖ్యలు కూడా భగీరథ్‌కు మద్దతుగా ఉన్నట్లు కనిపిస్తున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యాచార కేసుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. బీజేపీ అత్యాచార ఘటనల పట్ల ద్వంద్వ వైఖరిని అనుసరిస్తోందని, నరేంద్ర మోడీ పాలనలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. వెంటనే బండి భగీరథ్‌ను అరెస్టు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల, కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు ఎర్రవెల్లి నాగరాజు, సూరం పద్మ, గురజాల శ్రీధర్, అన్నదాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్, సిరిమల సత్యం, ఆడెపు రజిత, బెజిగం సురేష్, సర్గం శేఖర్, కందుకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం

**-ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి**



కామారెడ్డి, మే 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో కామారెడ్డి జిల్లా బాన్సువాడలో నూతనంగా నిర్మించిన ఆర్‌డీఓ/సబ్ కలెక్టర్ నివాసం,క్యాంపు కార్యాలయాన్ని నిర్మించడం జరిగిందనిరాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పోచారం శ్రీనివాస్ రెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లు నూతనంగా నిర్మించిన ఆర్డీవో సబ్ కలెక్టర్ నివాస క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ భవనం ద్వారా రెవెన్యూ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయని తెలిపారు. అధికారులు ప్రజల సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని సూచించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, బాన్సువాడ డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, రెవెన్యూ వ్యవస్థను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దేందుకు ఈ నూతన క్యాంపు కార్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, జగిత్యాల అదనపు కలెక్టర్ రాజా గౌడ్, బాన్సువాడ ఆర్‌డీఓ ఎడ్ల రవీందర్ రెడ్డి, బోధన్ ఆర్‌డీఓ, ఏఎంసీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు




కామారెడ్డి, మే 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అత్యవసర పరిస్థితులు, విపత్తు సందర్భాల్లో కామారెడ్డి జిల్లా స్థాయి సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం, స్పందన వ్యవస్థలను సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కోసం రాష్ట్రస్థాయి టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్ నిర్వహించింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఐడీఓసీసీ కలెక్టరేట్, కామారెడ్డి నుండి ఆన్‌లైన్ విధానంలో ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంది. జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆన్‌లైన్ ద్వారా టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్‌లో పాల్గొని జిల్లా సన్నద్ధత చర్యలను సమీక్షించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని అత్యవసర పరిస్థితుల్లో శాఖల పాత్రలు, బాధ్యతలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శాఖల మధ్య సమన్వయం, విపత్తు స్పందన వ్యవస్థలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, అత్యవసర సన్నద్ధత, సహజ, మానవసృష్టి విపత్తుల సమయంలో తక్షణ స్పందనపై ప్రధానంగా దృష్టి సారించారు. అధికారులు వివిధ అత్యవసర పరిస్థితులను ఊహించి, వాటికి అనుగుణంగా స్పందన వ్యూహాలపై చర్చించి జిల్లాలో సమర్థవంతమైన విపత్తు నిర్వహణకు చర్యలను సమీక్షించారు.ఇలాంటి టేబుల్‌టాప్ ఎక్సర్‌సైజ్‌లు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, అత్యవసర పరిస్థితులు, విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయి సన్నద్ధతను పెంపొందించడంలో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

**-ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 15

జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 26 పరీక్షా కేంద్రాలలో గణిత శాస్త్రం పేపర్-1ూా, బోటనీ పేపర్-1, రాజకీయ శాస్త్రం పేపర్-1 పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పరీక్షలకు జనరల్ విభాగంలో 2971 మంది, వొకేషనల్ విభాగంలో 217 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 3188 మంది కేటాయించగా, అందులో 3037 మంది హాజరయ్యారని తెలిపారు. జనరల్ విభాగంలో 132 మంది, వొకేషనల్ విభాగంలో 19 మంది కలిపి మొత్తం 151 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. తదుపరి రోజు పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.జిల్లాలో పరీక్షలు పూర్తిగా ప్రశాంతంగా సాగినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

# బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత





-బాల్య వివాహాలతో జరిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలి
-బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దు
-బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 15, తెలంగాణ పత్రిక

బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యతని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. స్త్రీ, మహిళా, శిశు , వృద్ధుల, దివ్యాంగుల, ట్రాన్స్ జెండర్స్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో బాలల హక్కుల పరిరక్షణపై రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్పంచులు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన్ కుమార్ రెడ్డి, బండి అపర్ణ, మర్రిపల్లి చందన, గోగుల సరిత, వందన గౌడ్, ప్రేమలత అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల రక్షణ.. సమాజం బాధ్యత టోల్ ఫ్రీ నంబర్లతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కిశోర బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు కుట్టు మిషన్ అందజేశారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల్లో బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలతో కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని, బాల్య వివాహాలు అడ్డుకోవాలని సూచించారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్లు ఉండవద్దని, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో సౌకర్యాలపై వివరించి.. ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధితోపాటు ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసి.. బాలల స్థితిగతులు, ఇబ్బందులు గుర్తించాలని సూచించారు. 1098 హెల్ప్ లైన్ వినియోగించుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పిల్లలకు వ్యాక్సిన్లు ఇప్పించాలని సూచించారు. బాలలే దేశ భవిష్యత్ అని, అందరి సహకారంతోనే ప్రతి సామాజిక రుగ్మతలోని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. మగ, ఆడపిల్లల ఇద్దరం సమానమని స్పష్టం చేశారు. ప్రతి వివాహం నమోదు కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలపై వివరించాలని తెలిపారు. ఆరు ఏండ్లలోపు పిల్లలు చేర్పించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాల బాలికలకు అవగాహన కల్పించాలని, చదువుతోనే సామాజిక. ఆర్థిక మార్పు సాధ్యమని తెలిపారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 18 ఏండ్ల లోపు బాల, బాలికలను కమిటీలు సంరక్షించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. జిల్లాలో 100కు పైగా అంగన్వాడీ ల భవనాలు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. బాలలపై వేధింపులు, బాల్య వివాహాలు నిరోధించాలని ఆదేశించారు. సర్పంచులు అంగన్వాడి కేంద్రాలు, స్కూల్స్ లో సందర్శించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమంతోపాటు చిన్నారులు హక్కుల రక్షణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలు నిరోధానికి ప్రభుత్వ అనేక పథకాలు అమలు చేస్తుందని వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని, గ్రామాల్లో పిల్లల స్కూల్స్ నుంచి డ్రాప్ ఔట్ కావద్దని తెలిపారు. విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సర్పంచులు, కార్యదర్శులు బాలల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు

-వేగంగా ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగంగా కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని స్పష్టం చేశారు. ధాన్యం తరలింపునకు లారీలు, ట్రాక్టర్లు, వ్యాన్లు అందుబాటులో పెట్టామని, ఇప్పటి వరకు 40 శాతానికి పైగా కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలో కార్మిక... ధార్మిక క్షేత్రం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, జిల్లాలో రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డ్ ల్లో బాలల హక్కుల కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని తెలిపారు. అనాథలకు ప్రభుత్వం ప్రతి నెలా మిషన్ వాత్సల్య కింద ప్రతి నెలా రూ.4000 సహాయం అందిస్తుందని, జిల్లాలో 117 మంది పిల్లలకు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఇంకా ఎవరైనా ఉంటే తమ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలను దత్తత కూడా చట్ట ప్రకారం తీసుకోవాలని, ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం ఇస్తున్నారా లేదా పరిశీలించాలని, ప్రతి వారంలో ఒక రోజు పంచాయతీ కార్యదర్శి పిల్లలతో కలిసి భోజనం చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ బాలల హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మిక శాఖ అధికారులతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి.. బాల కార్మికులకు విముక్తి కల్పించామని తెలిపారు. షి టీమ్ లు ఏర్పాటు చేసి.. మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాములు నాయక్, రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఎస్పీ నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# మండల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన






-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 15

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియలో భాగంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా,రైతులకు నష్టం కలుగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖల అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేసింది. ఇందులో భాగంగానే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా జిల్లాలోని అందరు పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాతనగర్లోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సంబంధిత శాఖల అధికారులతో కలిసి రైతులతో సమావేశమయ్యారు. అక్కడ పాల్గొన్న రైతులు ఎస్పీ కి తమ సమస్యల గురించి తెలియజేశారు. అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా గన్నీ బ్యాగులు,కొనుగోలు చేసిన ధాన్యం రవాణాకు సంబంధించి,ధాన్యాన్ని కప్పి ఉంచడానికి ఉపయోగించే తార్పాలిన్ పట్టాలకు సంభందించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతులకు అండగా నిలబడాలని సూచించారు. ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులతో పాటు పోలీసు వారికి కూడా సమాచారం అందించాలని కోరారు. అనంతరం అక్కడ ధాన్యం కొనుగోలు విధానాన్ని,ధాన్యాన్ని గ్రేడింగ్ చేసే విధానాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సైలు రమాదేవి,రవి ఇతర శాఖల అధికారులు,సిబ్బందితో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## చిన్నారుల చైల్డ్ డెత్ పై రివ్యూ కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 15

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు, జిల్లా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనిజేషన్ అధికారి డా ప్రతాప్ సమక్షంలో శుక్రవారం జిల్లా డి యం ఎచ్ ఓ కార్యాలయంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన చిన్నారుల మరణాలపై చైల్డ్ డెత్ రివ్యూ కార్యక్రమం నిర్వహించబడింది. సమావేశంలో చిన్నారుల మరణాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, మరణాలకు దారితీసిన కారణాలపై విచారణ చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి మరణాలను నివారించేందుకు అవసరమైన చర్యలపై వైద్య అధికారులకు సూచనలు అందజేయబడినవి. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మాతృ శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే గర్భిణీలు బాలింతలకు ప్రసవం అనంతరం పిల్లలు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు నిరంతర ఆరోగ్య విద్య, పోషకాహార సూచనలు వైద్య సేవలపై అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సిహెచ్ఓ నాగభూషణం ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా నక్క సతీష్ నియామకం

-మందకృష్ణ మాదిగ ఆశయ సాధన లక్ష్యం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 15

జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇంచార్జిగా జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన నక్క సతీష్ మాదిగ నియమితులయ్యారు. జగిత్యాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల గంగారం జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.?ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న నక్క సతీష్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా ఉద్యమ గళాన్ని వినిపించడంలో సతీష్ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తన నియామకంపై నక్క సతీష్ స్పందిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా నాయకత్వానికి, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ ఆశయాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

## బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలి

-పి వై ఎల్ కొత్తగూడ, గంగారం మండలాల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్ డిమాండ్

కొత్తగూడ మండల ప్రతినిధి:- మే 15. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, బాలికపై అత్యాచారం చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు, బండి భగీరథను తక్షణమే అరెస్టు చేయాలని, పివైఎల్ కొత్తగూడ, గంగారం మండలాల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి వై ఎల్ కొత్తగూడ, గంగారం మండలాల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ.. మైనర్ బాలికపై అఘాత్యానికి పాల్పడిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ పై కేసు నమోదై వారం రోజులు గడుస్తున్నా! ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని, తక్షణమే పోక్సో నిందితుడైన బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తుల పిల్లలు తప్పు చేస్తే ఒకలా! సామాన్యులు తప్పు చేస్తే మరోలా వ్యవహరించడం సరికాదని? మండిపడ్డారు. చట్టం ముందు అందరూ సమానులేనని చట్టం ప్రకారం బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, లేనిపక్షంలో ప్రజా ఆందోళనకు పునుకొవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ మండల నాయకులు కాసర్ల నగేష్, గట్టి సతీష్, భూక్య పూర్ణచందర్, ఐలబోయిన నరేష్, పార్టీ నాయకులు పుల్లన్న, బుర్కా బుచ్చి రాములు, మంగన్న, గట్టి సురేందర్, గుగ్గిళ్ళ వెంకన్న, పసునూరి రాజమల్లు, గజ్జి సోమన్న, జామ్లు, జక్కుల సమ్మన్న, గట్టి వెంకన్న, చల్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్ట బుంగ మరమ్మతు పనులు



-మెదక్ జిల్లా చిన్న శంకరం పేట (తెలంగాణ పత్రిక) మే 15

నాలుగు సంవత్సరాలుగా రైతులను ఇబ్బందులకు చేస్తున్న చెరువు కట్ట బుంగ మరమ్మతులు పనులను రుద్రారం, చందంపేట గ్రామాల సర్పంచులు ఆకుల సంతోషి నవీన్, నాయిని ప్రవీణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మరమ్మతులు పూర్తయితే రైతులకు సాగునీటి సమస్యలు తగ్గి వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లులు పుల్ల గల నరసింహులు, గరిగే నర్సింలు ఇరిగేషన్ ఏఈ వాసుదేవ్, బాలరాజ్ రామయ్య బాలమ్మ సత్యం దుర్గయ్య రేణుక లక్ష్మి లాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా దినోత్సవం

-గూడూరు గ్రంథాలయ శాఖలో పుస్తక ప్రదర్శన

-గ్రంథాలయ అధికారి మేరుగు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో



గూడూరు మండల ప్రతినిధి:- మే 15. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ ప్రభుత్వము నిర్వహిస్తున్నటువంటి" ప్రజాపాలన ప్రగతి నివేదికలో" భాగంగా, శుక్రవారం రోజున విద్యా దినోత్సవం సందర్భం గా, శాఖ గ్రంథాలయం గూడూరులో, శాఖ గ్రంథాలయ అధికారి మేరుగు నరేష్ గౌడ్ నిర్వహించిన పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ , ఉప సర్పంచ్ చంటి స్వామి, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎలమందల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు





ముధోల్: 15మే(తెలంగాణ పత్రిక)

అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హెచ్ పీ పెట్రోల్ బంక్ సమీపాన ఎలాంటి రవాణా పత్రాలు, ఇసుక అనుమతులు లేకపోవడంతో టిప్పర్ ను రెవెన్యూ అధికారులు, పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. సంబంధిత వ్యక్తులపైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణ, నిల్వలకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోతే నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామన్నారు. చట్టానికి వ్యతిరేకంగా వాహనాలను ఆపరాదని,లేని యెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.

### మండల వ్యాప్తంగా నేడు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 15.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు లారీ ఆఫీస్ సమీపంలో డి ఐ 600 మ్ మ్ పైప్‌లైన్ డైవర్షన్ పనులు చేపడుతున్న నేపథ్యంలో నేడు పినపాక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు నేడు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ అధికారులు తెలిపారు.ఉదయం సమయంలో నీటి సరఫరాపై ఆధారపడే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవకుండా ఉండాలని,సిబ్బంది మరమ్మతు పనులను వేగంగా కొనసాగిస్తున్నారని, సమస్య పరిష్కారమైన వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు వెల్లడించారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ పనుల కారణంగా పినపాక, కరకగూడెం, అల్లపల్లి, గుండాల మండలాలకు నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు.ప్రజలు ముందస్తుగా తాగునీటిని నిల్వ చేసుకొని సహకరించాలని సంబంధిత అధికారులు కోరారు.

# క్రికెట్ లో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి



-క్రికెట్ టోర్నీ ప్రారంభించిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,ఎస్సై..



వీణవంక ప్రతినిధి, మే 15 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రాంగణంలో శివాజీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన -రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్,ఎస్సై ఆవుల తిరుపతి ముఖ్య అతిథులుగా విచ్చేసి, క్రీడాకారుల పరిచయం అనంతరం టాస్ వేసి టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులు క్రికెట్లో రాణిస్తూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వేసవి సెలవుల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం మంచి ఆలోచనఅని, క్రికెట్లో క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవడానికి టోర్నమెంట్లు ఎంత ద్రోహం పడతాయని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు, క్రీడల్లో పాల్గొని పోటీ తత్వంతో ముందడుగు వేయాలన్నారు. నిత్యం సాధన తో చేసే ప్రతి పనిలో విజయం సాధిస్తారని, విద్యార్థులు పాఠశాలలో చిన్నప్పటినుండి అభిరుచి ఉన్న ఆటను ఎంచుకొని గ్రామం హర్షించే స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు ఆటలు ఆడడం వల్ల శరీరక దారుఢ్య తో పాటు, మానసిక ఉల్లాసం కలిగి ఉండి, క్రమశిక్షణతో కలిగిన నైపుణ్యాలు విలువలు, సమయ పాలనతో ఉత్తమ లక్షణాలు కలిగి ఉంటారన్నారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో గ్రామ సర్పంచ్ తో పాటుగా, ఉప సర్పంచ్,ఎస్సై, పోలీస్ సిబ్బంది, గ్రామ పాలకవర్గం, గ్రామ కార్యదర్శి యశోద,టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా వ్యవహరిస్తున్న శివాజీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులైన వీణవంక గ్రామ 8 వార్డు సభ్యులు భోగం అనిల్, గుర్రం రంజిత్, దాసరపు సంతోష్, క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న డీఎస్పీలకు ఘన సన్మానం

-సేవలను కొనియాడిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 15

శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసింగ్ కార్యక్రమాల అమలులో విశేష సేవలందించిన డీఎస్పీలు రఘుచందర్, శ్రీనివాస్ లు బదిలీపై వెళ్లనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బదిలీపై వెళ్తున్న అధికారులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలిపారు.జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకు వచ్చారని కొనియాడారు. ముఖ్యంగా పండుగలు, ఎన్నికలు, ప్రత్యేక బందోబస్తు విధులు,నేర నియంత్రణ, యువతలో మత్తు పదార్థాల నిర్మూలన వంటి అంశాల్లో అధికారులు సమర్థవంతంగా పని చేశారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రతి అధికారి తన బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని, అదే పోలీసింగ్‌కు అసలైన గుర్తింపని ఎస్పీ తెలిపారు.విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం ఉంటే ప్రజల ఆదరణతో పాటు ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా లభిస్తాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కొత్తగా బదిలీ అయిన ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన సేవా తత్వంతో పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని, తమ అనుభవంతో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న డీఎస్పీలు జిల్లాలో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పనిచేయడం గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. ంజిల్లాలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సహకారం ఎల్లప్పుడూ లభించిందని పేర్కొన్నారు. జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రఘు చందర్, శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహణ






-విద్యార్థుల్లో పఠనాభిరుచి పెంపొందించడమే లక్ష్యం పసుపులేటి వీరబాబు

కొత్తగూడెం ఆర్ సి మే 15(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యా వారోత్సవాల సందర్భంగా మే 15న గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మే 11 నుండి 17 వరకు జరుగుతున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్యఅతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా "మారుతున్న సమాజంలో గ్రంథా లయాల అభివృద్ధి -- వాటి ప్రయోజనాలు" అనే అంశంపై విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసి వివిధ రకాల గ్రంథాలతో పాటు బ్రెయిల్ లిపి పుస్తకాలను కూడా ప్రదర్శించారు. పాఠకుల సంఖ్య పెంపొందించే లక్ష్యంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఉత్తమ పాఠకులను సన్మానించడంతో పాటు వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులు కూడా అందించారు. ఈ సందర్భంగా పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనాభిరుచి పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన గ్రంథాలయ సిబ్బందిని అభినందించి, గ్రంథపాలకులను సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి. మణి మృదుల, ఆఫీస్ ఇంచార్జి ఎం. నవీన్ కుమార్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బి. సన్నీ, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెట్రోల్, డీజిల్ పై 3 రూపాయలు పెంపు,పేదలకు పెనుభారం

-అయోమయంలో ఆగమవుతున్న సామాన్యుడు..

వీణవంక ప్రతినిధి, మే 15 ( తెలంగాణ పత్రిక).

భారత కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై మూడు రూపాయల సుంకం పెంచుతూ, సామాన్యుడి నెత్తిన భారాన్ని మోపింది. పెట్రోల్, డీజిల్ పై మూడు రూపాలు అదనంగా పెంచడంతో పెట్రోల్ ధర లీటర్ కు 110. 97 రూపాయలు, డీజిల్ ధర లీటర్ కు 95.78 రూపాయలకు చేరుకుంది. సగటు పేదవాడి నుండి ధనవంతుని వరకు నిత్యం రవాణా కోసం, ప్రయాణ నిమిత్తం రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారస్తులు ప్రైవేటు వాహనాలను, టాక్సీలను,బైకులను వాడడం జరుగుతుంది. బైకులలో పెట్రోల్, కొన్ని కార్లలో పెట్రోల్, కొన్ని కార్లలో డీజిల్ వాడకంతో వాహనాలు నడుస్తున్న, ఈనాటి వేగవంతమైన కంప్యూటర్ యుగంలో పెట్రోల్, డిజిల్, గ్యాస్ వాడకంతో వేల కోట్ల వాహనాలు రోడ్లపై, రైయి,రైముంటు ప్రయాణిస్తున్నాయి. కానీ, పెట్రోల్, డీజిల్ పై మూడు రూపాయలు పెంపుతో సామాన్యుడిపై పెను భారం పడుతుందని, కేంద్ర ప్రభుత్వం ఆలోచన లేకుండా పేదలను, దినసరి కూలీలను, చిన్న చిన్నవ్యాపారస్తులను,సామాన్యులను ఇబ్బంది పెడుతుందని సామాజికవేత్తలు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.



# గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవం చేసిన





**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 15 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రంలో విద్యా వారోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వెల్దుర్తి శాఖ గ్రంథాలయంలో (లైబ్రరీ డే) గ్రంథాలయ దినోత్సవం పుస్తక ప్రదర్శన కార్యక్రమాలను జిల్లా గ్రంధాల సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి సర్పంచి ఆదర్శ్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సరస్వతి దేవి విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి గీతాలాపన చేశారు. అనంతరం ఆమె చేతుల మీదుగా పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. గ్రంథాలయంలో కలియ తిరుగుతూ విద్యార్థిని విద్యార్థుల చేత పుస్తకాల చదవడంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని విజ్ఞానానికి పుస్తకాలు గుండెకాయ లాంటివని పేర్కొన్నారు. విద్యార్థులు ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయాల్లోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. విద్య వారోత్సవాల లక్ష్యం మే 11 నుండి 17వ తేదీ వరకు జరుగుతున్న ఈ విద్యా వారోత్సవాల ద్వారా చదువుపై విద్యార్థులకు ఆసక్తిని పెంచడమే లక్ష్యమని అన్నారు. జిల్లావ్యాప్తంగా లైబ్రేరియన్ సిబ్బంది తక్కువగా ఉన్నందున డిప్టేషన్ పై సిబ్బంది కొరత వలన లైబ్రరీ కొనసాగుతుందన్నారు. త్వరలోనే ప్రభుత్వం ద్వారా నోటిఫికేషన్ వేయించి లైబ్రేరియన్ అధికారులను నియమించే ఏర్పాటు చేస్తామన్నారు. లైబ్రేరియన్ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ కిష్ట గౌడ్ ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ ముత్తబాయ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 15, తెలంగాణ పత్రిక

మానవాడ గ్రామంలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న జనగాం రామ్ చరణ్ గా గ్రామస్తులు, స్నేహితులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకోవడంతో పాటు సమాజ సేవలో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, చల్ల ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జనగాం రామ్ చరణ్ తన జన్మదిన సందర్భంగా కూలీలకు చల్లని మజ్జిగ, సల్ల ప్యాకెట్లు అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. పని ప్రదేశాలకు వెళ్లి కూలీలను స్వయంగా పలకరించి వారికి ప్యాకెట్లు అందించడం విశేషంగా నిలిచింది.ఈ సేవా కార్యక్రమం ద్వారా జన్మదినాన్ని కేవలం వ్యక్తిగత వేడుకగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవచ్చని రామ్ చరణ్ నిరూపించారు. అవసరంలో ఉన్న వారికి అండగా నిలవాలనే వారి సేవా భావాన్ని గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ జనగాం రామ్ చరణ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆదర్శప్రాయమని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలతో ముడిపెట్టి జరుపుకుంటే ఎంతో మందికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రశంసలు అందుకుంది.

# ఈత కోసం వెళ్లి క్వారీ గుంతలు మునిగి ఇద్దరు బాలురు మృతి




వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 15 (తెలంగాణ పత్రిక): ఈత కొట్టేందుకు వెళ్లినఇద్దరు బాలురు ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో మునిగి మృతి చెందిన విషాద ఘటన మాసాయిపేట మండలం హాకింపేట గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. మాసాయిపేట గ్రామానికి చెందిన జల నంద కిషోర్ (15), భాను(15) ఈత కొట్టేందుకు హాకింపేట గ్రామ శివారులో ఉన్న క్వారీ గుంత వద్దకు వెళ్లారు. ఈత కొట్టే క్రమంలో ప్రమాదవశాత్తు లోతైన నీటి గుంత వైపు వెళ్లి మునిగిపోయి ఇద్దరూ గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి బాలుర మృతదేహాలను వెలికి తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు బాలురు మృతి చెందడంతో మాసాయిపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ రేట్లను వెంటనే తగ్గించాలి




**-సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు**

మిర్యాలగూడ ప్రతినిధి//మే 15:(తెలంగాణ పత్రిక):- నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు డీజిల్ తగ్గించాలని సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మిర్యాలగూడ సాగర్ రోడ్డులో ఆటోకు తాడుగట్టి లాక్కుంటూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు డీజిల్ ధరలను యుద్ధ ప్రాతిపదిక పైన తగ్గించాలని వారు డిమాండ్ చేసినారు. పెట్రోల్ కు లీటర్ మూడు రూపాయల 39 పైసలు డీజిల్ కి మూడు రూపాయల 24 పైసలు పెంచి వాహన దారులపై రైతులపై ప్రజలపై నిత్యవసర వస్తువుల సరుకులపై ఎక్కువ గా ప్రభావం పడే పరిస్థితి ఉందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుచిత ఆలోచనల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని వారు అన్నారు. ఇంకొక నెల రోజులలో రైతులు ఖరీఫ్ పంటకు సిద్ధమయ్యే తరణములో డీజిల్ పెంచడం వలన రైతులపై ఎక్కువ భారం పడే పరిస్థితి ఉందని వారన్నారు. డీజిల్ పెరగడం వలన రవాణా వ్యవస్థ మీద ప్రభావం పడి నిత్యావసర వస్తువుల సరుకులు కూరగాయలు పండ్లు ఫలాలు ధరలు పెరిగి సామాన్యులపై గుది బండగా మారనున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్య లు జిల్లా యాదగిరి పోలేపల్లి ఉదయ్ కుమార్, మండల సమితి సభ్యులు గువ్వల మట్టయ్య, జమ్ముల కోటయ్య, భాస్కర్ల, పరమేష్, దోనేటి వెంకన్న, శుద్ధ బోయిన రాములు, ఎస్కే రహీం, బంటు దేవి వరప్రసాద్, సిహెచ్ రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# సముద్రాలింగాపూర్ వద్ద ఘోర ప్రమాదం

**-బస్సు, కారు, ద్విచక్ర వాహనం ఢీ**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 15




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రతిమ విజ్ఞాన విద్యా సంస్థకు చెందిన బస్సు, కారు బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సముద్ర లింగాపూర్ శివారులో ఈ ప్రమాదం సంభవించింది. ఢీకొన్న ధాటికి కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను వాహనం నుండి బయటకు తీసి, చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల పేరుతో ఏటా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా, ఆచరణలో మాత్రం ఫలితం శూన్యంగా కనిపిస్తోంది. అవగాహన సదస్సులు కేవలం ఫొటోలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల అమలులో అధికారుల పర్యవేక్షణ లోపించడం, వాహనదారుల్లో నిర్లక్ష్యం పెరగడం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోంది. జిల్లాలో రోజురోజుకూ రోడ్డు ప్రమాదాల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతోంది. ముఖ్యంగా యువత అతివేగంతో వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, కారులో సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వంటి ఉల్లంఘనలు ప్రాణాల మీదకు తెస్తున్నాయి. వేగం కంటే ప్రాణం మిన్న అనే నిజాన్ని విస్మరించి, ఒక్క క్షణం చేసే నిర్లక్ష్యం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోంది.

# బండి భగీరథును రక్షించడమే మనుధర్మ శాస్త్రమా?

**-ఐద్వా పట్టణ కార్యదర్శి అరుణ**

మిర్యాలగూడ ప్రతినిధి//మే 15:(తెలంగాణ పత్రిక):-



మనుధర్మ శాస్త్రాన్ని నిత్యం వల్లించే బిజెపి నాయకులు బండి భగీరథను రక్షించమని ఆశాస్త్రం చెబుతుందా అని ఐద్వా పట్టణ కార్యదర్శి అరుణ ప్రశ్నించారు. శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ మహిళలు అర్ధరాత్రి పూట ఒంటరిగా నడిచిన్నాడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని గాంధీ మహాత్ముడు కోరిన దేశంలో బండి భగీరథ లాంటి వ్యక్తి తిరగడం సిగ్గుచేటైన విషయమని వారన్నారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేంద్రం మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం విచారకరమని అన్నారు. బాధితురాలు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్కు వెళితే వారు వ్యవహరించిన తీరు దారుణంగా ఉందని వారు విమర్శించారు. నిందితులు కరీంనగర్లో బాధితురాలిపై నే హనీ ట్రాప్ కేసు పెట్టే వరకు పోలీసులు వేసి ఆ తర్వాత ఫిర్యాదు స్వీకరించడం చట్టాన్ని తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడమేనని విమర్శించారు. గతంలో దేశాన్ని కుదిపివేసిన హా త్రాస్, ఉన్నావో కేసుల్లో బిజెపి ప్రభుత్వాలు ఏ విధంగా అయితే నిందితులను కాపాడే ప్రయత్నం చేశాయో ఇప్పుడు కూడా అదే ధోరణి కల్పిస్తుందని వారు తెలిపారు. బాధ్యురాలికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం పోలీసులు నిందితులకు పక్షాన నిలబడడం సరికాదన్నారు. పోలీసులు అధికార పార్టీకి లొంగకుండా కేస్ నమోదు చేసి మహిళల గౌరవాన్ని కాపాడాలని వారు కోరారు.

# ఓగ్గు నర్సయ్య పెట్రోల్ బంక్ లో ఉచిత మినరల్ వాటర్ ప్రారంభం

ఇల్లంతకుంట మే 15 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలంలోని ఓగ్గు నర్సయ్య పెట్రోల్ బంక్ లో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లె సర్పంచ్ నవీన్ రెడ్డి, జంగంరెడ్డిపల్లి సర్పంచ్ సునీత తిరుపతి, గొల్లపల్లి సర్పంచ్ రాడం లక్ష్మి ప్రవీణ్, ఉప సర్పంచ్ లక్ష్మణ్‌తో పాటు నాయకులు పత్రి అంజయ్య, మ్యాక శ్రీనివాస్, బైరి శ్రీనివాస్, శంకర్ మరియు ఇతర స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ యాజమాన్యం మాట్లాడుతూ, పరిసర ప్రాంతాల ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీటిని ఉచితంగా అందించాలనే ఉద్దేశంతోనే ఈ శుద్ధి నీటి కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గజసింగవరంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 15

రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామ పంచాయతీ పరిధిలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -- అన్నదాతల అవగాహన కార్యక్రమంను శుక్రవారం రోజున నిర్వహించారు ఈకార్యక్రమం అన్నదాతల అభివృద్ధి కార్యక్రమం (ఏప్రిల్ 27 -- మే 23, 2026)లో భాగంగా జరిగింది. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్ సతీష్ (అసిస్టెంట్ ప్రొఫెసర్) డాక్టర్ ఆర్ సుధారాణి (టీచింగ్ అసోసియేట్) రైతులకు పంటల సమగ్ర నిర్వహణ, తక్కువ వినియోగం, నేల ఆరోగ్యం పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ ఆర్ సుధారాణి హైడ్రోపోనిక్స్, ఏరోపోనిక్స్ వంటి ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులను రైతులకు వివరించి, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే మార్గాలను సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఎం.డి. సలాహుద్దీన్ నేలలో సూక్ష్మజీవుల ప్రాధాన్యం, సన్న రకాల వరి సాగు అవసరంపై రైతులకు అవగాహన కల్పించారు. మండల ఉద్యాన శాఖ అధికారి చి. లోకేష్ పంటల మార్పిడి ప్రాముఖ్యతను వివరించడంతో పాటు ఆయిల్ పామ్ సాగు పద్ధతులు, నిర్వహణ, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై రైతులతో తన అనుభవాలను పంచుకున్నారు. రైతులు ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి డి. ముకుంద కుమార్ వివిధ ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రైతులకు లభించే ప్రయోజనాలు నేల పరీక్షల ప్రాముఖ్యతపై సమగ్రంగా వివరించారు ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల శంకర్ రెడ్డి ఉప సర్పంచ్ కాపరవేణి భాస్కర్ సుమారు 40 మంది రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు విద్యార్థి జాన్ విశాల్ రాజు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు కార్యక్రమంపై సానుకూలంగా స్పందించి, వ్యవసాయ అభివృద్ధికి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు.

## మణుగూరు బీసీ కులాల జేఏసీ కార్యాలయం పునఃప్రారంభం



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 15.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , మణుగూరులో బీసీ కులాల జేఏసీ కార్యాచరణకు మరింత బలం చేకూరేలా కీలక కార్యక్రమశీ నిర్వహించబడింది. మణుగూరులోని శ్రీశ్రీ నగర్ బోర్డు ఎదురుగా ఏర్పాటు చేసిన బీసీ కులాల జేఏసీ పినపాక నియోజకవర్గ కార్యాలయాన్ని పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కార్యదర్శి బుర్ర సోమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల సాధన కోసం బీసీ జేఏసీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాధాన్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి సంఘటిత శక్తి అవసరమని అభిప్రాయపడ్డారు. మణుగూరు మండల బీసీ జేఏసీ నాయకులు పొదిల వీరబాబు మాట్లాడుతూ స్థానిక స్థాయిలో బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాలయం వేదికగా పనిచేస్తుందని, సామాజిక న్యాయం కోసం ప్రతి బీసీ కుటుంబం ఒక్కటిగా నిలబడాల్సిన అవసరం ఉందని రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో బీసీలు బలపడితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.కుల సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొని జేఏసీ కార్యాలయం ప్రారంభాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా నాయకులు కలిసి కార్యాలయ బోర్డును ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.భవిష్యత్తులో ప్రజా సమస్యలపై ఉద్యమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ కార్యాలయం కీలక వేదిక కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవి , బొడ్డు చంద్రమౌళి, చారి, కుమారస్వామి, తౌడం శ్రీనివాస్, సదానందం ,రంగు ఆంజనేయులు,మహిళా నాయకులు సౌజన్య, చింతపాటి విజయలక్ష్మి, స్వరూప నజీమా, బెక్కం జయమ్మ బోల్లు.నర్సమ్మ ముసలమ్మ కుమారి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ... ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//మే 15:(తెలంగాణ పత్రిక):-




మిర్యాలగూడ పట్టణంలోనే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దామరచర్ల మండలం లోని పలు గ్రామాలకు చెందిన లబ్ధి దారులకు కల్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధి దారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ లబ్ది దారుల కుటుంబ సభ్యులకు, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే అనేక ప్రజా ప్రయోజనమైన పనులను చేపట్టిందని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహ వినియోగదారులకు 200యూనిట్ల కరెంటు, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందించే వైద్యం, సన్నబియ్యం,, రేషన్ కార్డులు సన్న వడ్లపై బోనస్, ఎన్నో హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నన్ను సస్పెండ్ చేసే అధికారం మండల పార్టీకి లేదు : కోలేటి భవాని శంకర్

-సతీష్ రెడ్డి కారుపై జగన్మోహన్ రెడ్డి ఫోటో ఎందుకు..?
-వ్యక్తిగత అభిమానం వేరు...పార్టీ వేరు.. అనే విషయం తెలియదా...?
-రేగా కాంతారావు స్పందన కోసం ఎదురు చూస్తున్నా...!

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి,మే 15.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలానికి చెందిన రాజకీయ సీనియర్ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయిన కోలేటి భవాని శంకర్ ను గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లుగా బి ఆర్ స్ పార్టీ మండల అడహక్ అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ప్రకటించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ అంశానికి సంబంధించి కోలేటి భవాని శంకర్ పత్రికా ముఖంగా ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ ప్రకటనలో బిఆర్ఎస్ పార్టీలో రాష్ట్రస్థాయి కమిటీ నియోజకవర్గ ఇన్చార్జిలు మాత్రమే ఉన్నారని.. మండల, జిల్లా స్థాయి కమిటీలు మరియు అనుబంధ సంఘాల కమిటీలు రద్దు అయినట్లుగా పార్టీ అధిష్టానం ప్రకటించారన్నారు. పినపాక మండల అడహక్ కమిటీ అని ప్రస్తావిస్తూ ప్రెస్ నోట్ జారీ చేసి నన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారని అడహక్ కమిటీ ఎప్పుడు వేసినారు ఒకవేళ కమిటీ వేస్తే అది అధిష్టానముద్ర ఆమోదం లోకి వచ్చిన తర్వాతే అమల్లోకి వస్తుంది అని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు 40 సంవత్సరాల జన్మదిన వేడుకలలో అన్ని పార్టీలలో ఉన్న తుమ్మల అభిమాన సంఘం నుండి కలసి ఆ వేడుకలలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఒకవేళ అది తప్పు అయితే పగడాల సతీష్ రెడ్డి కారుపై వైయస్ జగన్మోహన్ రెడ్డి బొమ్మ పెట్టుకొని ఎందుకు తిరుగుతున్నారు. ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజున వేడుకలు ఎందుకు నిర్వహిస్తున్నారు మీరు చేసే తప్పు కాదా..? అని సూటిగా ప్రశ్నించారు. ఈ విషయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గుర్తించాలని కోరారు.తుమ్మల కాంగ్రెస్ పార్టీలోకి పోయినప్పుడు నేను బిఆర్ఎస్ పార్టీలోనే రేగా వెన్నంటి పనిచేసిన నాయకుడినని నన్ను పార్టీలో కొనసాగించడం లేదా తొలగించడం పై తుది నిర్ణయం రేగాదే అని, నన్ను సస్పెండ్ చేసే అధికారం మండల పార్టీకి లేదని



తెలిపారు.పార్టీ వేరు.. వ్యక్తిగత అభిమానం వేరు.. సతీష్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. నా నుండి స్వార్ధ రాజకీయాలకు తావు లేదు అని నేను కాంగ్రెస్ పార్టీకి పోయే సమస్య లేదని స్పష్టం చేశారు.రేగా కాంతారావు నుండి స్పందన కోసం వేచి చూస్తున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలి





-ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించాలి
-కొనుగోలు, రవాణాలో ఎలాంటి సమస్య లేకుండా చూడాలి
-ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి
-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 15 (తెలంగాణ పత్రిక):

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలని, అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించాలని కొనుగోలు, రవాణాలో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు.వెల్దుర్తి మండల కేంద్రంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ తో కలిసికలెక్టర్ ప్రతి మాసింగ్ పరిశీలించారు.

-ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని కొనుగోలు ప్రక్రియలో. జాప్యానికి తావు లేదన్నారు. కొనుగోలు రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రవాణా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. సరిపడా లారీలు కొనుగోలు కేంద్రాలకు పంపాలని ఆదేశించారు. కచ్చితమైన రిజిస్టర్లు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని శుభ్రపరచాలని తాలు, రాళ్ల ,మట్టి గుల్లలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రైతుల సహకరించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ పరికరాలు అందుబాటులో లేకపోతే మరొక చోట నుంచి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం చదవాలి





-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఎస్సీ స్టడీ సర్కిల్ ఖాళీ సీట్లలో అడ్మిషన్లకు సంప్రదించాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 15, తెలంగాణ పత్రిక

పోటీ పరీక్షల కోసం అభ్యర్థులు ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాల్లో కింద ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఐదు నెలల ఉచిత శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా స్టడీ సర్కిల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్క నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఐదు నెలల ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి అభ్యర్థి ఒక్కో సబ్జెక్ట్ కు పక్కా ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజూ దినపత్రికలు చదవాలని సూచించారు. దీంతో రాష్ట్ర, దేశ, ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అన్ని విషయాలు తెలుస్తాయని తెలిపారు. ఎక్కువ గంటలు చదవాలని, రివిజన్ చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విధానంలో ఉన్న కోచింగ్ ను వినియోగించుకొని అందరూ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ఖాళీగా ఉన్న సీట్లను ప్రభుత్వ నిబంధనల మేరకు భర్తీ చేస్తామని, అభ్యర్థులు సిరిసిల్లలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నేడు దోమకొండ జిపి లో ఉచిత వైద్య శిబిరం

కామారెడ్డి మే 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మెడిసిటీ హాస్పిటల్ ఘనపూర్, మేడ్చల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిభిరం శనివారం కామారెడ్డి జిల్లా దొమకొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10 గంటల నుండి 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహి ంచబడును.ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు, వరిబీజము, బీజకుట్లు, గడ్డలు, కనథులు, థైరాయిడ్ గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు కూడా మరియు స్పైయిన్ ఆపరేషన్, కాలుకు రాడ్స్ తీయబడును చూడబడును.మందులు ఉచితంగా పంపిణీ చేయబడును. ఇట్టి అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా దోమకొండ సర్పంచ్ ఐరెని నరసయ్య గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ కార్యదర్శి యాదగిరి లు ఒక ప్రకటనలో కోరారు.

# బండి భగీరథును అరెస్టు చేయాలి

**-కామ్రేడ్ పానుగంటి పర్వతాలు డిమాండ్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి మే 15, తెలంగాణ పత్రిక.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు బండి భగీరథ 17 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం చేసిన ఆరోపణలపై ఫోక్సో కేస్ ఎదురుకుంటున్న భగీరథను తక్షణమే అరెస్టు చేయాలని కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం నాడు శంషాబాద్ పట్టణంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడారు తండ్రి హోంమంత్రి కావడంతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని భగీరథ చేసే నేరాలు అన్ని ఇన్ని కావు అని గతంలో ఎన్నో దుర్ఘటనలో బండి భగీరథ నేరస్తుడని ఆనాటి నుండి భగీరథ ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేదని ఆయన తెలిపారు 17 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసగించే అత్యాచార ప్రయత్నం చేయడం దుర్మార్గమని ఇలాంటి నిందితులను సమాజం క్షమించకూడదని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు కొడుకు చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి తండ్రి బండి సంజయ్ తాను కేంద్ర మంత్రిని అని మరిచిపోయి వివిధ సభలలో ప్రశ్నించిన వాళ్లను బెదిరించే పద్ధతిలో మాట్లాడటం హేయమైన చర్య అని ఆయన అన్నారు తండ్రిగా ఫెయిల్ అయిన బండి సంజయ్ కనీసం మంత్రిగా నైనా చట్టాలను ప్రజాస్వామ్యాన్ని గౌరవించి



తన కొడుకు తప్పును అర్థం చేసుకొని పోలీసులకు పట్టించే బాధ్యత నుండి వైదొలిగి కొడుకును కాపాడడానికి తన మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నాడని ఆయన విమర్శించారు ఈ కేసును కప్పిపుచ్చుకోవడానికి జైశ్రీరామ్ జై హనుమంతు అని నినాదాలు చేస్తూ యువతను ఈ కేసు పై ఆలోచన చేయకుండా చేయడానికి బండి సంజయ్ ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బండి సంజయ్ ని మంత్రివర్గం నుండి తప్పించి పార్టీ పరువు కాపాడుకోవాలని ఆయన సూచించారు విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ ప్రధమ ర్యాంకర్ ను అభినందించిన ఎమ్మెల్యే

**-పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే**

**-గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

చండూరు తెలంగాణ పత్రిక మే 15

చండూరు: ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో చండూరు మున్సిపాలిటీ కి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 588 /600 మార్కులతో కారింగు దీక్షిత మునుగోడు నియోజకవర్గం మొదటి ర్యాంకును సాధించినందులకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛమును అందించి ఘనంగా సన్మానించి, అభినందించారు. అలాగే 580 మార్కులు సాధించిన శిరంశెట్టి అక్షరను, 579 మార్కులు సాధించిన కందుల దివ్యను, 575 మార్కులు సాధించిన తుమ్మల జయశ్రీని, 573 మార్కులు సాధించిన ఆలేటి శిరీషను, 572 మార్కులు సాధించిన భూతరాజు ఐశ్వర్యను, 571 మార్కులు సాధించిన నారాబోయిన కుమార స్వామిలందరిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థలు గత సంవత్సరం 590 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకులు సాధించి, మళ్లీ ఈ సంవత్సరం కూడా 588 మార్కులను సాధించి మునుగోడు నియోజకవర్గం లో మొదటి స్థానంలో ఉండడం గర్వకారణం అని అన్నారు. విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని,



పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్న గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ మోడ్ లో ధాన్యం ఆన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**-ధాన్యం దిగుమతులలో రైస్ మిల్లర్ల నిర్లక్ష్యాన్ని సహించం**

**-కొనుగోలు కేంద్రాల దగ్గర స్టాక్ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి**

**-కేంద్రాలకు వచ్చే ధాన్యాంని బట్టి రవాణా శాఖ అధికారులు సరిపడా ట్రక్లను సమాకూర్చాలిలి**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 15 మే

జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను మిషన్ మోడ్ లో వేగవంతం జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతులు , తదితర అంశాలపై అదనపు కలెక్టర్ నగేష్ . అదనపు ఎస్పీ విక్రాంత్ సింగ్ , ఆర్డీవోలు,సివిల్ సప్లై, కోపరేటివ్,, తాసిల్దార్లు, ఎంపీడీవోలు పోలీస్, డి ఆర్ డి ఓ అధికారులతో కలెక్టరేట్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం




జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండాకేంద్రాలకు వచ్చే ధాన్యాంని బట్టి రవాణా శాఖ అధికారులు సరిపడా ట్రక్లను సమకూర్చాలన్నారు. వరి కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిoచాలని, ప్రస్తుతం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిషన్ మోడ్ లో మిల్లులకు తరలించాలని, ధాన్యం దిగుమతుల విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు




కేంద్రాల్లో తూకం, రవాణా, గన్నీ బ్యాగుల సరఫరా, హమాలీల ఏర్పాటు వంటి అంశాల్లో అలక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు.రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో హమాలీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వరి ధాన్యం దిగుమతి త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు. ఈ గూగుల్ మీట్లో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పత్రికా మిత్రులకు సన్మానం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో శుక్రవారం రోజున ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన కేజీ - పీజీ విద్యా సంస్థల గ్రంథాలయ కర్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రంథాలయం స్థాపించిన నాటి నుండి నేటి వరకు గ్రంథాలయంలో చదువుకొని ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన దేవిశ ఏడబ్ల్యూఈ ఉద్యోగం తిరుపతి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగము, ఏ రవి ఎస్ జిటి ఉద్యోగము వంటి పలువురు ప్రభుత్వ ఉద్యోగులను సన్మానించడం జరిగింది ఆఉద్యోగులు మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో ఉన్నటువంటి మెటీరియల్ ఆధారంగానే తాము ఉన్నత ఉద్యోగాలు సంపాదించామని ఉద్యోగులు తెలిపారు ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలనే కోరికతో లైబ్రరీ సదుపాయలను సమర్థవంతంగా వినియోగించుకొని ఉద్యోగాలు సంపాదించినటువంటి వారి అనుభవం




మీకు స్ఫూర్తి కావాలని లైబ్రరీలో చోటు ఉన్న మిగతా ఉద్యోగస్తులకు ప్రిన్సిపాల్ తెలియజేశారు అనంతరం పాత్రికేయ మిత్రుల సమావేశ కార్యక్రమం నిర్వహించి తమ కళాశాల కార్యక్రమాల గురించి సౌకర్యాల గురించి తెలియజేస్తూ ప్రతిరోజు పత్రిక రూపంలో వివరిస్తున్న అందరి పాత్రికేయుల కృషిని అభినందిస్తూ అందుబాటులో ఉన్న అందరి పాత్రికేయులను శాలువతో సత్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం ప్రభాకర్, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పీఓ పాక ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రావణ్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఆదివిష్ణువు, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి. వాణి, డాక్టర్ కె.వి. బిక్షమయ్య,మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శంకర్ అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి**



కామారెడ్డి, మే 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో గల గ్రంధాలయాలను నిరుద్యోగులు, విద్యార్థులు వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు.జిల్లా గ్రంథాలయ శాఖా గ్రంధాలయం దోమకొండ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఎడ్యుకేషన్ డే సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పాల్గొని గ్రంథాలయ ప్రాముఖ్యత పుస్తక పఠన గురించి రీడర్స్ కు మరియు పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి మోటివేషన్ స్కిల్స్ వారికి వివరించటం జరిగింది ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ ఐరేణి నర్సయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి యస్ వంశీ కృష్ణ గ్రంధాలయ సిబ్బంది పాఠకులు సీనియర్ సిటిజన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట మే 15 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం జరిగిన కేకు కటింగ్ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సిద్ధం వేణుతో పాటు నాయకులు పాల్గొని కేకు కటింగ్ చేసి ఒకరికొకరు కేకులు తినిపించుకొని రసమయి బాలకిషన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ వి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

**-ఎమ్మెల్సీ శంకర్ నాయక్**



మిర్యాలగూడ ప్రతినిధి //మే 15:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోనే జి జె సి గ్రౌండ్ నందు వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు ఎన్ వి ఆర్ రెస్ట్ మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా కిడ్స్ ముఖ్యఅతిథి వచ్చిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించటం చాలా సంతోషకర విషయం ఈ క్యాంపులో 250 టీషర్ట్స్ ప్రతిరోజు 5000 రూపాయల అల్పాహారం క్రీడాకారులకు ఇవ్వడం చాలా గర్వకారణం ఫౌండేషన్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఎంత ఎత్తు ఎదిగిన ఒక క్రీడాకారుడుగా ఇట్లాంటి కార్యక్రమాలు చేయడం చాలా అభినందించగల విషయం అని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా క్రీడాకారులు ప్రతినిత్యం ప్రాక్టీస్ చేస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానని తెలియజేయడం జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షులు క్రీడాకిట్ల దాత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ అడావత్ అశోక్, కౌన్సిలర్ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్ 25 వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి జానకిరామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుడిపాటి కృష్ణ, :ఆర్గనైజర్ కన్యబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, ఫిజికల్ డైరెక్టర్ కోచస్ నాగరాజు, గడగోజు అశోక చారి, భీమేష్ లక్ష్మణ్, సతీష్, మహేష్, జనార్దన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాతికేళ్ల క్రితం తప్పిపోయిన వృద్ధుడు పోలీసుల కృషితో సంతొంటికి చేరారు




కామారెడ్డి, మే 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దాదాపు పాతికేళ్ల క్రితం తప్పిపోయిన ఓ వృద్ధుడు పోలీసుల కృషితో మళ్లీ సొంతింటికి చేరారు. కామారెడ్డి పట్టణ పోలీసులు శుక్రవారం ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పూటన్ పల్లి గ్రామానికి చెందిన 65 ఏళ్ల సత్యనారాయణ చారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. సత్యనారాయణ చారి 24 ఏళ్ల క్రితం తప్పిపోయాడు. గురువారం రాత్రి కామారెడ్డి పోలీస్ కానిస్టేబుల్ అశోక్, హోంగార్డు రవి పట్టణంలో తనిఖీలు నిర్వహిస్తుండగా కనిపించిన సత్యనారాయణ చారి దగ్గర వివరాలు సేకరించారు. అనంతరం కామారెడ్డి పోలీస్ స్టేషన్కు సమాచారం అందించారు. వెంటనే వారు గద్వాల్ పోలీస్ స్టేషన్కు వివరాలను అందజేయగా వారు వివరాలు తెలుసుకొని గ్రామంలో విచారించి సత్యనారాయణ తప్పిపోయిన విషయం నిజమేనని నిర్ధారించారు. తప్పిపోయిన వ్యక్తి ఫొటో చూసిన కుటుంబ సభ్యులు ఆయన సత్యనారాయణ చారిగా గుర్తుపట్టారు. దాంతో గద్వాల్ పోలీసులు కుటుంబ సభ్యులను కామారెడ్డి కి పోలీస్ స్టేషన్కు పంపించారు. శుక్రవారం ఉదయం పట్టణ సీఐ నరహరి సమక్షంలో సత్యనారాయణ చారిని వారి కుమారులకు అప్పగించారు. వృద్ధుని ఆచూకీ కనుగొన్న సిబ్బందిని సీఐ అభినందించారు.

## గుట్టపై నుండి జారిపడి కూలి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి మే 15 తెలంగాణ పత్రిక.



ప్రమాదవశాత్తు గుట్ట పై నుండి జారి కిందపడి కూలీ మృతి చెందిన సంఘటన శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కొత్వాల్ గూడ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ప్రక్కనే ఉన్న కూలీలను పిలిచి విచారించగా తమ తో పాటు పనిచేసే కూలి అని వారు తెలపడంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతి చెందిన టపాస్ బెర్రా వెస్ట్ బెంగాల్ లోని దీనజపూర్ కి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. తపాస్ బెర్ర గత 13వ తేదీన కూలి నిమిత్తం వచ్చినట్లు తెలిపారు. గుట్టపై నుండి కిందికి దిగడానికి చెప్పులు చేతిలో పట్టుకొని దిగుతుండగా ప్రమాదవశాత్తు పై నుండి కింద పడడంతో తలకి తీవ్ర గాయమై మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## కోటగిరిలో యువకుడు మృతి

కోటగిరి తెలంగాణ పత్రిక మే 15 .



కోటగిరి మండల కేంద్రానికి చెందిన ముత్తిపేట సాత్విక్ అనే యువకుడు గురువారం సాయంత్రం 6:30 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన మాసెట్టి ప్రతాప్ అనే వ్యక్తితో కలిసి కారులో ఏత్తొండ వైపు వెళుతుండగా ఏత్తొండ క్యాంప్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాగానే డ్రైవర్ ప్రతాప్ వ్యక్తి కారును అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో రోడ్డుపై ఉన్న డివైడర్ ను ఢీకొట్టగా సాత్విక్ కు తలకు పక్కటెముకలకు బలమైన గాయాలు కావడంతో ఆయనకు చికిత్స నిమిత్తం బోధన్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అట్టిగాయలతో సాత్విక్ చనిపోయాడని తెలిపారు . యువకుడు కుటుంబ సభ్యులు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సునీల్ తెలిపారు.

# చిల్లపల్లిగ్రామంలో చోరీ ఘటన





-ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 15 మే

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్లపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని తాళాలు వేసి ఉన్న నాలుగు ఇండ్లలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను అపహరించినట్లు బాధితులు తెలిపారు.ఘటన విషయం తెలుసుకున్న వెంటనే మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ ఘటనాస్థలానికి చేరుకుని చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించారు. ప్రతి ఇంటిని సందర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు పోలీసులు అండగా ఉంటారని, నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్ట్ చేస్తామని భరోసా ఇచ్చారు. చోరీ ఘటనపై క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరిస్తున్నామని తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తూ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో రాత్రి పహారాను మరింత పెంచాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా చోరీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. కావున ప్రతి గ్రామంలో ప్రజలు తమ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే శుభకార్యాలు లేదా ఇతర పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు వంటి విలువైన వస్తువులు ఉంచరాదని తెలిపారు. వీలైతే వాటిని తమ వెంట తీసుకెళ్లాలని, లేకపోతే నమ్మకస్తులైన వ్యక్తుల వద్ద గాని లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, ఎస్ఐలు ప్రవీణ్ రెడ్డి, శంకర్, పెద్ద శంకరంపేట్ పోలీసులు, క్లూస్ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రోజు సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించాలి






-గ్రామాల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి
-అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా
-పాపన్నపేట పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్.

పాపన్నపేట, ప్రతినిధి మే 15:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బాధితుల సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. గ్రామాల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాత్రి వేళల్లో పహారా నిర్వహణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, ఫేక్ వార్తలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో డీసీఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌పీల కమిషన్ దందా..? టీఎంసీ నిర్లక్ష్యంపై మహిళల ఆగ్రహం లోన్ల వ్యవహారంలో అవకతవకలు..? అధికారుల మౌనంపై అనుమానాలు.?

తెలంగాణ పత్రిక మే 15 జగిత్యాల జిల్లా



జిల్లాలో జరుగుతున్న మహిళా సంఘాల లోన్ల వ్యవహారంపై టీఎంసీ స్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఆర్‌పీలు మరింత ధైర్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మహిళా సంఘాల సమస్యలను వినాల్సిన అధికారులు బాధితులను పట్టించుకోకపోతే సామాన్య మహిళలు ఎవరిని ఆశ్రయించాలనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాల్సిన అధికారులు మౌనం పాటించడం వెనుక కారణాలేమిటన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. లోన్ల పేరుతో పేద మహిళలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. కమిషన్ల వసూళ్ల వెనుక ఉన్న అసలు బాధ్యులు ఎవరు..? ఎవరికి ఎంత వాటా వెళ్తోంది..? అధికారుల పర్యవేక్షణ ఎందుకు లేదు..? అనే అంశాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మహిళా సంఘాలకు సంబంధించిన లోన్ల ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం, సభ్యులకు పూర్తి వివరాలు తెలియజేయ కపోవడం, రికార్డులు చూపించకపోవడం వంటి అంశాలపై బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌పీలు మరియు కొందరు లీడర్లు కలిసి సభ్యుల అభిప్రాయాలను పట్టించుకోకుండా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తు న్నాయి. ప్రత్యేకంగా పేద, చదువు తక్కువగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని లోన్ల వివరాలు గోప్యంగా ఉంచుతున్నారనే ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోంది. మహిళల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కమిషన్ల వసూళ్లు జరుగుతు న్నాయా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం పట్ల మహిళా సంఘాల సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌పీలు కమిషన్లు తీసుకుంటున్నారని ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఫిర్యాదులపై స్పందించకుండా కాలయాపన చేయడం వెనుక కారణాలేమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు.ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టి, మహిళా సంఘాల సభ్యులకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. కమిషన్ల దందాలో ఎవరెవరు భాగస్వాము లయ్యారు..? అధికారుల పాత్ర ఏమిటి..? అనే అంశాలపై పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# హమాలీల సంఖ్య పెంచి, ధాన్యం అన్ లోడింగ్ చేయాలి





**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 15, తెలంగాణ పత్రిక

కొనుగోలు కేంద్రాల్లో సేకరించి, లారీల ద్వారా సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లలో నిల్వ చేయడానికి తరలించిన ధాన్యం బస్తాలను అన్ లోడింగ్ చేయడానికి హమాలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లను సందర్శించి, ధాన్యం అన్ లోడింగ్ చేస్తున్న తీరును కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వ చేసేందుకు అందుబాటులో ఉన్న షెడ్ ల వివరాలను సంబంధిత అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. వేసవి కాలం దృష్ట్యా హమాలీల కోసం త్రాగునీరు, భోజనం, తదితర సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఎన్ని లారీలు వచ్చాయి, ఎన్ని లారీల ధాన్యం అన్ లోడ్ చేశారు అనే వివరాలను ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లోడింగ్ చేయాలని సూచించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సందర్భనలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు.

# డిఫాల్టర్ రైస్ మిల్లర్స్ ఎప్పటికీ తప్పించుకోలేరు

కామారెడ్డి , మే15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వం సరఫరా చేసిన ధాన్యాన్ని పక్కదారి పట్టించిన అక్రమ రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదైన విషయం తెలిసిందే 2021 ,22 ఖరీఫ్ సీజన్ నుంచి 2024, 25 ఖరీఫ్ సీజన్ వరకు 40 మంది రైస్ మిల్లర్లు సుమారు 90 కోట్ల రూపాయల ధాన్యం మాయం చేశారు పౌరసరఫరాల సంస్థ అధికారుల ఫిర్యాదుతో ఆయా మిల్లర్లపై కేసులు నమోదు చేశారు తమపై అన్యాయంగా కేసులు నమోదు చేశారంటూ సదరు మిల్లర్లు హైకోర్టును ఆశ్రయించారు తమపై దాఖలైన ఎఫ్ఐఆర్లను కొట్టివేయాలని పిటిషన్ వేశారు స్పందించిన కోర్టు ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని పేర్కొంటూ మిల్లర్ల పిటిషన్ కొట్టి వేసింది న్యాయస్థానం తీర్పుతో సీఎంఆర్ బకాయి ఉన్న మిల్లర్లు ఏం చేయాలో తెలియక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు జిల్లాలో 56 మంది బిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ బాకీ పడ్డారు వీరందరూ 126 కోట్ల సీఎంఆర్ ఇవ్వాల్సి ఉండగా అధికారుల ఒత్తిడితో దాదాపు 16 మంది బకాయిలు ఇచ్చారు మిగతా 40 మంది మిల్లర్లు సుమారు 90 కోట్ల బియ్యం ఇవ్వకపోవడంతో అధికారులు వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు కొందరు మిల్లర్లు కావాలనే దురుద్దేశంతో ధాన్యాన్ని బయట అమ్ముకున్నారు హైదరాబాదు నుంచి వచ్చిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జిల్లాలో రైస్ మిల్లులపై దాడులు చేసి ధాన్యం మాయమైన విషయం బెల్ లోకి వచ్చింది హడావిడిగా మిల్లులను ఏర్పాటు చేయడం దాన్యం తీసుకొని గుర్తుచప్పుడు కాకుండా విక్రయించుకోవడం వంటి సంఘటనలు జిల్లాలో గత 10 సంవత్సరలుగా కొనసాగుతూ వస్తోంది ధాన్యం విక్రయించగా వచ్చిన డబ్బులను వ్యాపారం నిమిత్తం వాడుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీకాంత్ మాట్లాడుతూ సిఎంఆర్ ఇవ్వాలని మిల్లుల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు వీరంతా హైకోర్టుకు వెళితే అక్కడ కోర్టు మిల్లర్ల పిటిషన్ కొట్టి వేసిందని వివరించారు.

# ఫోన్ టాపింగ్ కేసు లో సీట్ఎదుట హాజరైన గంప ప్రసాద్

కామారెడ్డి, మే 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతమైంది. అప్పట్లో అధికార పక్షం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతిపక్ష నేతలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా కామారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గంప ప్రసాద్‌కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేయగా, ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ టవర్స్‌లో ఉన్న సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు సిట్ అధికారుల ఎదుట హాజరైన గంప ప్రసాద్ సుమారు గంటన్నర పాటు తన వాంగ్మూలాన్ని ఇచ్చారు. ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న



పరిణామాలు, ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన అనుమానాలు, వ్యక్తిగత సమాచారం లీక్ అయిన అంశాలపై అధికారులు ఆయన్ను ప్రశ్నించి వివరాలు నమోదు చేసుకున్నారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిందిగంప ప్రసాద్ విచారణ అనంతరం గంప ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ.. "నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే విషయం సిట్ అధికారులు చెప్పే వరకు నాకు తెలియదు.ఈ ట్యాపింగ్ వల్ల నా వ్యక్తిగత సమాచారం బహిరంగమై, నా వ్యక్తిగత విషయాలు బహిర్గతమయ్యాయని దీనివల్ల ఎన్నో ఇబ్బందులకు ఎదురు కావలసి వచ్చిందని ఆయన వివరించినట్లు తెలిపారు.

# శ్రేయోభిలాషుల సందడిలో బలరాం యాదవ్ జన్మదిన వేడుకలు వైభవంగా





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మే 15,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ యువ నాయకుడు బలరాం యాదవ్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే బలరాం యాదవ్ జన్మదినాన్ని ఆయన శ్రేయోభిలాషులు, అభిమానులు, యువత, వివిధ వర్గాల ప్రజలు పండుగలా జరుపుకోవడం విశేషం.ఉదయం నుంచే ఆయన నివాసం వద్ద సందడి నెలకొంది. అభిమానులు, స్నేహితులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేస్తూ బలరాం యాదవ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకుడిగా ఆయన చూపిస్తున్న సేవా దృక్పథం, ప్రజల సమస్యల పట్ల చూపుతున్న చిత్తశుద్ధి, అందరినీ కలుపుకుపోయే నాయకత్వ లక్షణాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయని మారబోయిన రాజు యాదవ్ కొనియాడారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వ్యాపార వేత్తలు, యువజన సంఘాల ప్రతినిధులు ఆయన నివాసానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందడం బలరాం యాదవ్ వ్యక్తిత్వానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చురుకైన పాత్ర, అవసరమైన వారికి అండగా నిలిచే సేవాభావం, యువతను సమాజ సేవ వైపు నడిపించే నాయకత్వం ఆయనను ప్రత్యేక స్థానంలో నిలిపిందన్నారు.ప్రత్యేకంగా యువత పెద్ద ఎత్తున పాల్గొనడం ఈ వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ప్రజల మద్యే నా బలం, వారి ఆశీస్సులే నా ప్రేరణ అని బలరాం యాదవ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం, యువత భవిష్యత్తు కోసం మరింత కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.స్థానిక ప్రజలు మాట్లాడుతూ, బలరాం యాదవ్ కేవలం ఒక నిర్మాణ సంస్థ యజమాని మాత్రమే కాదు రాజకీయ నాయకుడిగ కాకుండా, అందరికీ అందుబాటులో ఉండే మనిషి, అవసరంలో అండగా నిలిచే సహాయకుడు, యువతకు మార్గదర్శి అని ప్రశంసించారు. పేదల సమస్యలు, కాలనీల అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో ఆయన చూపుతున్న నిబద్ధత అభినందనీయమని అన్నారు.జన్మదిన వేడుకల సందర్భంగా, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బలరాం యాదవ్‌కు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, మరింత ఉన్నత స్థానం కలగాలని అభిమానులు ఆకాంక్షించారు.మొత్తంగా శ్రీరాంనగర్‌లో జరిగిన ఈ జన్మదిన వేడుకలు కేవలం పుట్టినరోజు సంబరాలకే పరిమితం కాకుండా, ప్రజల మధ్య బలరాం యాదవ్‌కు ఉన్న ఆదరణ, అభిమానాన్ని ప్రతిబింబించే మహోత్సవంగా నిలిచాయి.

# గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు



పాపన్నపేట, ప్రతినిధిమే15:(తెలంగాణ పత్రిక):

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని పాపన్నపేట సర్పంచ్ లింగంపేట పావని నరేందర్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని పాపన్నపేట గ్రంథాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఐదవ రోజు విద్యా వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శనను ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు,విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందడంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం డిజిటల్ యుగంలో కూడా పుస్తకాల ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని, ప్రతి విద్యార్థి చదివే అలవాటు పెంపొందించుకోవాలని ఆమె పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో లైబ్రేరియన్ కుక్కునూరు నరేంద్ర రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్, నాయకులు ఖలీం,రాములు, శ్రీను గ్రామ ప్రజలు,విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతులలో రైస్ మిల్లర్ల నిర్లక్ష్యాన్ని సహించం

**-ఆర్డీవో రమాదేవి**



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 15

కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలని మెదక్ ఆర్డీవో రమాదేవి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు శుక్రవారం చిన్నశంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో ఉన్న వాయుపుత్ర రైస్ మిల్ ను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ, హమాలీల కొరత లేకుండా లారీలు త్వరగా కాళీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని రైస్ మిల్ యజమాన్యానికి తెలిపారు. అలాగే మండలంలోని గవ్వలపల్లి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ, హమాలి, వడ్లతూకం మరియు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యాన్ని ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఎంపీ రఘునందన్ రావును

## మర్యాదపూర్వకంగా కలిసిన ఆవుల లక్ష్మారెడ్డి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 15, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామం చెందిన శుక్రవారం రోజున ఎంపీ రఘునందన్ రావును బీజేపీ కార్యకర్త ఆవుల లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యక్రమాలు, స్థానిక అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎంపీ రఘునందన్ రావు సూచించినట్లు సమాచారం.బీజేపీ కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆవుల లక్ష్మారెడ్డి ఎంపీని కలవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ భేటీ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## హిందూ ఏక్యాత్ర ఘన విజయం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 15, తెలంగాణ పత్రిక



హిందూ ఏక్యాత్ర సభ ఘనంగా విజయవంతమైంది. ఈ యాత్రకు హనుమాన్ భక్తులు, హిందూ ధర్మాన్ని ఆచరించే ప్రజలు, శ్రేయోభిలాషులు, ధర్మపండితులు, వేద పండితులు, యువత, చిన్నారులు, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సభలో హిందూ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, ధార్మిక విలువల పరిరక్షణపై ప్రసంగాలు నిర్వహించగా, భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో సభ ప్రాంగణాన్ని మార్మోగించారు. హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ యాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ఐక్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, కొనుకటి హరీష్, జువ్వెత్తుల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల నాగరాజు, నాగరాజు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



కామారెడ్డి ,మే 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి లో చిన్నప్పటి నుండి తమతో చదువుకొని కాని రాని లోకాలకు వెళ్లిన తమ మిత్రుడు పిప్పిరి రాకేష్ నడుము నొప్పితో బాధపడుతు మరణించడం తో 10వ తరగతి కి చెందిన 2005-06 బ్యాచ్ విద్యార్థులు పిప్పిరి రాకేష్ మరణించిన సందర్భంగా వారి అంత్యక్రియలకి రూ. 45000, 75 కిలోల రైస్, మజ్జిగ ప్యాకెట్స్, కిరణ సామాగ్రి ని ఆర్థిక సహాయం తమ స్నేహాన్ని చాటుకున్నారు. తమ చిన్ననాటి మిత్రుడు తమ నుండి దూరం కావడం బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో దీకొండ శ్రీధర్, విద్యాసాగర్,నవీన్, రెడ్డి, నరేందర్,రాజుకుమార్, సుధాకర్,షరీఫ్, శ్రీమాన్ శ్రీనివాస్ ,తెనుగు స్వామి, సాగర్ రెడ్డి, నరేష్, మహేష్ లు పాల్గొన్నారు.

## బండి భగీరథను కాపాడేది రాష్ట్ర ప్రభుత్వమే

-మాజీ కార్పొరేటర్ బన్నాల గీత
-కేంద్ర హోంమంత్రి కుమారుడిని కాపాడేది రాష్ట్ర హోం మంత్రి (రేవంత్ రెడ్డి)
-మాజీ కార్పొరేటర్ బన్నాల గీత
-బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి..
-మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా

ఉప్పల్,మే15 (తెలంగాణ పత్రిక):-



బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ మైనర్ బాలికపై చేసిన అఘాయిత్యానికి పోక్సో కేసు పెట్టి 8రోజులు గడుస్తున్న అరెస్టు చేయని నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.అనంతరం నిరసన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గీతాప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ...కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని వెంటనే అరెస్టు చేయాలని, మైనర్ బాలికపై చేసిన అఘాయిత్యానికి పోక్సో కేసు పెట్టి ఎనిమిది రోజులు గడుస్తున్నా పోలీసులు నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం కూడా బండి సంజయ్ కుమారుడికి అన్ని రకాలుగా సహకరిస్తుందని ఆరోపించారు.ఇదే బండి సంజయ్ కుమారుడి స్థానంలో సామాన్యమైన వ్యక్తి ఉండి ఉంటే పోక్సో కేసు నమోదు అయి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరించేదేనని ప్రశ్నించారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మైనర్ బాలికకు న్యాయం జరిగే విధంగా వెంటనే బండి సంజయ్ కుమారుడి బండి భగీరథను అరెస్టు చేసి సిట్ విచారణకి వచ్చే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని లేదంటే శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేస్తామని బండి సంజయ్ కుమారుడు అరెస్ట్ అయ్యేంతవరకు ఆ పోరాటం ఆగదని హెచ్చరించారు.,

# బదిలీపై వెళ్తున్న డీఎస్పీలకు ఘన సన్మానం, సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్







తెలంగాణ పత్రిక మే 15 జగిత్యాల జిల్లా ప్రతినిధి

శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసింగ్ కార్యక్రమాల అమలులో విశేష సేవలందించిన డీఎస్పీలు రఘు చందర్, శ్రీనివాస్ లు బదిలీపై వెళ్లనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు బదిలీపై వెళ్లనున్న అధికారులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. ముఖ్యంగా పండుగలు, ఎన్నికలు, ప్రత్యేక బందోబస్తు విధులు,నేర నియంత్రణ, యువతలో మత్తు పదార్థాల నిర్మూలన వంటి అంశాల్లో అధికారులు సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రతి అధికారి తన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని, అదే పోలీసింగ్‌కు అసలైన గుర్తింపని ఎస్పీ గారు తెలిపారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం ఉంటే ప్రజల ఆదరణతో పాటు ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా లభిస్తాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కొత్తగా బదిలీ అయిన ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన సేవా తత్వంతో పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని, తమ అనుభవంతో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లనున్న డీఎస్పీలు కూడా జగిత్యాల జిల్లాలో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ జిల్లా ఎస్పీ గారి మార్గదర్శకత్వంలో పనిచేయడం గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. జిల్లాలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సహకారం ఎల్లప్పుడూ లభించిందని పేర్కొన్నారు. జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రఘు చందర్, శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గంలో ఎలాంటి తప్పిదాలు జరగలేదు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్

-ఇటీవల జరిగిన ఏసీబీ దాడులకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ వై చైర్మన్
-గత పాలకులు చేసిన తప్పిదాల వలన ఇప్పుడు ఏసీబీ దాడులు

మిర్యాలగూడ ప్రతినిధి//మే 15:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ఇటీవల జరిగిన ఏసీబీ దాడుల గురించి మున్సిపల్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ - బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష - నవీన్, నూతన పాలకవర్గం ఏర్పడిన నాటి నుండి ఎలాంటి అవకతవకలు జరగలేదని వారు అన్నారు. శుక్రవారం చైర్మన్ ఛాంబర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏసీబీ దాడుల పట్ల మా పాలకవర్గంలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. గత పాలనలోనే జరిగాయని, కొన్ని రోజులుగా వస్తున్న కథనాల ద్వారా ప్రజలు ఎన్నో రకాల అనుమానాలతో అపోహతో ఉన్నారని వాటిని తీవ్రంగా ఖండించారు. డంపింగ్ యార్డ్ లో షెడ్డు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అది నిర్మాణం జరిగేటప్పుడు కాంట్రాక్టర్ ద్వారా పనులు చేస్తున్న క్రమంలో షెడ్డు కూలిపోవడం జరిగిందని దాన్ని మరల నూతనంగా ఏర్పాటు చేశామని వారు అన్నారు, డంపింగ్ యార్డ్ లో నూతన టెక్నాలజీతో వస్తున్నటువంటి పరికరాలతో రీసైక్లింగ్ చేయుటకు అన్ని సిద్ధంగా ఉన్నాయని డంపింగ్ యార్డు పట్ల ఎలాంటి అవినీతి జరగలేదని వారు అన్నారు. పట్టణ ప్రజలు సెన్సెక్స్కు సహకరిస్తే కేంద్ర ప్రభుత్వం నుండి కొన్ని నిధులు వస్తాయని వాటిని పట్టణ అభివృద్ధికి ఉపయోగించవచ్చని వారన్నారు. ఏసీబీ దాడుల పట్ల కార్యాలయంలో అధికారుల్లో పనిచేయగలిగే తత్వం మార్పు వచ్చిందన్నారు. పట్టణ ప్రజలకు నెల రోజులలో మున్సిపాలిటీలో ఎలాంటి అవినీతి కి తావు లేకుండా ఉండేవిధంగా మార్పులు ఉంటాయని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన మున్సిపల్ కార్యాలయంలో తమకు నేరుగా తెలియజేయాలన్నారు. సకాలంలో ఇంటి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మీరు పన్ను చెల్లిస్తేనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

# పార్టీ బలోపేతానికి సమస్యగా కృషి చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి





-పాత హబ్సిగూడ డివిజన్ సన్నాహక సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపు

ఉప్పల్,మే15 (తెలంగాణ పత్రిక):-

పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని హబ్సిగూడ డివిజన్ లో విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. పాత హబ్సిగూడ డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరా ఎంపిరియల్ లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మెంబర్‌షిప్ సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ బివిచారి, కంచర్ల సోమిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పసుల ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వి.యాదగిరి, కైలాస్పతిగౌడ్, కాలేరు జై. నవీన్, వీరేందర్, యకాంతరావు, మేకల శ్రీనివాస్, మనోహర్, సంజయ్, నరేందర్, మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, లక్ష్మి ముఖ్యనాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక నాయకులు,మాజీ డివిజన్ అధ్యక్షులు,యువ నాయకులు,మహిళా నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.